జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 5 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# 15 నుంచి ఆన్ లైన్లో
# 700 ప్రభుత్వ సేవలు

- నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికలు
- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలి
- దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలి



**అమరావతి**

విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, - మిగతా3లో



## తొలి మధ్యవర్తి శ్రీకృష్ణ భగవానుడే..

- మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను సెటిల్ చేసుకోండి: సుప్రీంకోర్టు
- సమస్య పరిష్కారం కోసం ఓ కమిటీని ప్రతిపాదిస్తున్నాం
- ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆలయ ట్రస్టు బోర్డుకు మధ్యవర్తిత్వం వహిస్తుంది



## తీవ్ర చిక్కుల్లో అనిల్ అంబానీ

- బ్యాంక్‌లకు ఈడీ నోటీసులు
- మనీలాండరింగ్ కేసులో దర్యాప్తు చేపట్టిన ఈడీ
- మొత్తం 12-13 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు
- వీటిల్లో పబ్లిక్ సెక్టార్‌తోపాటు ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు



## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ

- ఆగస్టు 15 వ తేదీ నుంచి రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు
- కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ప్రజలకు చేరువ
- జనవరి నెలలో కర్నాటక, తమిళనాడు, తెలంగాణలో పర్యటించి అక్కడ అమలు జరుగుతున్న ఫ్రీ బస్సు పథకాన్ని పరిశీలించినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రకటన



## ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..

- లోక్‌సభలో గణాంకాలను వెల్లడించిన మంత్రి..!
- దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు
- 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేత



## మందు బాబులకు గుడ్ న్యూస్

- కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- కొత్త మద్యం విధానాన్ని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు
- ఆల్కాహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం విక్రయాలతో నష్టం తగ్గించవచ్చు

## 'లోకేశ్‌కు సీఎం పదవి.. చంద్రబాబు ఇంట్లో గొడవలు'



- వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి
- భయంకరమైన కుట్రలకు చంద్రబాబు ఆద్యుడు
- చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించింది
- ముఖ్యమంత్రి పదవి కోసం లోకేశ్ ఇంట్లో గొడవలు పెడుతున్నాడు. కుటుంబ కలహాలు పెరిగాయి.
- లోకేశ్‌ను అందుకే చంద్రబాబు పొగుడుతున్నారు.

**తాడేపల్లి**

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌పై వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్య మంత్రి పదవి కోసం లోకేశ్ ఇంట్లో గొడవ చేస్తున్నారని అన్నారు. ఇదే సమయంలో తండ్రిని మించిన అవినీతిలో లోకేశ్ మునిగి పోయారని విమర్శలు చేశారు. భయంకరమైన కుట్రలకు చంద్రబాబు ఆద్యుడు అని చెప్పుకొచ్చారు. చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించింది అంటూ కామెంట్స్ చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తాజాగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పదవి కోసం లోకేశ్ ఇంట్లో గొడవలు పెడుతున్నాడు. కుటుంబ కలహాలు పెరిగాయి. లోకేశ్‌ను అందుకే చంద్రబాబు పొగుడుతున్నారు. సరిగ్గా చదువుకోని లోకేశ్‌ను మంత్రిని చేశారు. - మిగతా3లో

# విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు



- ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి.
- ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి
- టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.

**విశాఖపట్టణం**

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో ఐదు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో ప్రభుత్వం వీటికి భూములు కేటాయించింది. ఐదు కంపెనీలు కలిపి రూ.19 వేలకు పైచిలుకు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని అధికారులు చెప్తున్నారు. ఐదు ఐటీ సంస్థలు కూడా విశాఖ కేంద్రంగా పెట్టుబడులు పెడుతున్నాయి. మరోవైపు ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ఐదు ఐటీ కంపెనీలు రానున్నాయి. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఏపీ ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో టీసీఎస్, కాగ్నిజెంట్ క్యాంపస్‌లు ఏర్పాటు చేయనున్నాయి. తాజాగా మరో ఐదు ఐటీ కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ ఐదు కంపెనీలు కూడా విశాఖపట్నంలోనే పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించగా.. తాజాగా వీటికి ఏపీ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్స్ బోర్డు లో తీసుకున్న నిర్ణయం మేరకు ఐదు ఐటీ కంపెనీలకు - మిగతా3లో

## రాష్ట్రపతితో గంటల వ్యవధిలో మోదీ, అమిత్ భేటీలు.. అందుకేనా?



- ఈ వరుస భేటీలపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడకపోయినప్పటికీ.. పలు ఊహాగానాలు
- జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరణ కోసమేనంటూ సోషల్‌మీడియాలో ప్రచారం
- ఆర్టికల్ 370ని రద్దుచేసి ఆరేళ్ల పూర్తవుతున్న తరుణంలో జరిగిన భేటీలతో ఈ తరహా చర్చ

## సింగపూర్‌లో జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసింది

- మున్సిపాల్టీల్లో వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యం
- స్వచ్ఛాంధ్ర కోసం సీఎం చంద్రబాబు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు
- డిసెంబర్ నాటికి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా ఏపీని మారుస్తాం
- మీడియా సమావేశంలో పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ



# తొలి మధ్యవర్తి శ్రీకృష్ణ భగవానుడే

**న్యూఢిల్లీ:** 150 ఏళ్లకు పైగా చరిత్ర కల్గిన పురాతన బాంకే బిహారీ ఆలయానికి సంబంధించి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం-ఆలయ ట్రస్టుల మధ్య నెలకొన్న వివాదాన్ని ఉన్నత స్థాయి కమిటి మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. బృందావన్‌లో ఉన్న బాంకే బిహారీ కృష్ణ దేవాలయం అంశానికి సంబంధించి సోమవారం జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ప్రధానంగా రూ. 500 కోట్లను ఆలయ నిధులతో దేవాలయ అభివృద్ధి పనులను చేపట్టడానికి యూపీ ప్రభుత్వం సిద్ధం కాగా, ఆలయ ట్రస్టు అభ్యంతరం వ్యక్తం చేయడంపై ఇది సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. ఆలయ నిధులను అభివృద్ధికి వాడటానికి మే 15వ తేదీన సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వగా, తాజా తీర్పులో ఆ వివాదాన్ని ఓ కమిటీ ఏర్పాటు చేసి దాని ద్వారా సెటిల్ చేసుకోవాలని ధర్మాసనం పేర్కొంది. అదే సమయంలో గత తీర్పును ఉపసంహరించుకోవాలని ధర్మాసనం మౌఖికంగా ప్రతిపాదించింది ప్రస్తుత ధర్మాసనం.

**తొలి మధ్యవర్తి శ్రీకృష్ణ భగవానుడే..**

బాంకే బిహారీ ఆలయం-యూపీ ప్రభుత్వం వివాదంపై జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన సుప్రీంకోర్టు ఇలా వ్యాఖ్యానించింది. ' బృందావన్‌లోని బాంకే బిహారీ టెంపుల్‌కు తొలి మధ్యవర్తి శ్రీకృష్ణ భగవానుడే. ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా సెటిల్ చేసుకోండి. సమస్య పరిష్కారం కోసం ఓ కమిటీని ప్రతిపాదిస్తున్నాం. ఆ కమిటీ రాష్ట్ర ప్రభుత్వానికి ఆలయ ట్రస్టు బోర్డుకు మధ్యవర్తిత్వం వహిస్తుంది. గత సుప్రీంకోర్టు తీర్పులో కొంత భాగాన్ని నిలుపుదల చేద్దాం. హైకోర్టు మాజీ న్యాయమూర్తి లేక సీనియర్ రిటైర్డ్ జిల్లా జడ్జి ఇరు పక్షాలకు ధర్మకర్తగా ఉంటారు' అని స్పష్టం చేసింది.

**ఇదీ ఆలయ చరిత్ర..**

1862లో నిర్మించబడిన ఈ ఆలయం రాజస్తానీ శైలిలో నిర్మించబడింది
ఉత్తరప్రదేశ్‌లోని బాంకే బిహారీ ఆలయం బృందావన్‌లో ఉన్న శ్రీకృష్ణ భక్తులకు అత్యంత పవిత్రమైన స్థలాలలో ఒకటి.
ఆధ్యాత్మికతతో నిండిన ప్రదేశం.




ఇక్కడ శ్రీ బాంకే బిహారీగా పూజించబడే కృష్ణుడు, బాలరూపంలో దర్శనమిస్తాడు.
ప్రత్యేకత: ఈ ఆలయంలో గంటలు మోగించరు, హారతులు ఇవ్వరు
ఇది భక్తి శ్రద్ధలకు అడ్డురాకుండా ఉండేందుకు అనాదిగా వస్తున్న ఆచారం.
ఏడాదిలో ఒక్కసారి మాత్రమే, అక్షయ తృతీయ రోజున మాత్రమే భక్తులు దేవుని పాదాలను దర్శించగలుగుతారు.
వివాదం ఇలా.. ఆలయ అభివృద్ధికి సంబంధించి యూపీ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకురావడం ఆలయ ట్రస్ట్ అభ్యంతరం వ్యక్తం చేసింది. తద్వారా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై గత మే నెలలో సుప్రీంకోర్టు తీర్పును వెలువరిస్తూ.. రూ. 500 కోట్లను కారిడార్ ప్రాజెక్ట్ కింద ఆలయ అభివృద్ధి కోసం వాడుకోవచ్చని స్పష్టం చేసింది.
యూపీ ప్రభుత్వంతో బాంకే బిహారీ టెంపుల్ ట్రస్టు మధ్య వివాదం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదానికి కారణం రూ. 500 కోట్ల కారిడార్ ప్రాజెక్ట్. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ ప్రణాళికను తీసుకురాగా, ఆలయ ట్రస్ట్ దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీనిపై మరోసారి విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. గత తీర్పును మౌఖికంగా నిలుపుదల చేస్తూ దీనిపై ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదించింది. దీన్ని హైకోర్టు లేదా, జిల్లా కోర్టు మాజీ జడ్జిల ద్వారా ఓ కమిటీ ఏర్పాటు చేసి మధ్యవర్తిత్వంతో వివాదాన్ని పరిష్కరించడమే సరైన మార్గంగా పేర్కొంది.

**ఆలయ వారసత్వం దెబ్బతింటుందనే..**

యూపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆలయ అభివృద్ధి-నిధులు ఆర్డినెన్స్‌పై స్థానికంగా తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఒకవైపు ఆలయ ట్రస్ట్ అభ్యంతరంతో పాటు స్థానిక ప్రజలు కూడా వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి పేరుతో మరమ్మత్తులు చేపడితే ఆలయ వారసత్వం, వాస్తవికత దెబ్బతింటుందని అభిప్రాయం వ్యక్తమైంది. ఇది సున్నితమైన అంశం కావడంతో పాటు ఆధ్యాత్మిక వైభవం, సంప్రదాయాల సమతుల్యతలపై అనేక ప్రశ్నలు లేవనెత్తింది.

# రాహుల్ గాంధీ భారత వ్యతిరేక మనస్తత్వం బయటపడింది

## 'సుప్రీం' మదలింపుపై బీజేపీ నేతల వ్యాఖ్యలు..

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేతను సర్వోన్నత న్యాయస్థానం మందలించింది. నిజమైన భారతదేశ పౌరుడు అయితే ఇలాంటి వ్యాఖ్య చేసి వుండేవారు కాదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సోషల్ మీడియాకు బదులుగా పార్లమెంట్‌లో ఆయా అంశాలను ఎందుకు మాట్లాడలేదని నిలదీసింది. అయితే, సుప్రీంకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ నిరాధాఅమైన వాదనలు చేసినందుకు సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించిందన్నారు. వేల చదరపు కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా సైన్యం ఆక్రమించిందని రాహుల్ చేసిన ప్రకటన దేశానికి హానికరమని.. మన సాయుధ దళాల నైతికతను తగ్గిస్తుందన్నారు. ఇలాంటి నిరాధారమైన ప్రకటనలు చేయొద్దని రాహుల్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. అయినా తమ మాట వినడం లేదన్నారు. కనీసం సుప్రీంకోర్టు హెచ్చరించినందుకు సంతోషంగా ఉన్నానన్నారు. భారతీయుడిగా రాహుల్ ఇలాంటి వ్యాఖ్యలు చేకూడదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యలు చేసిందన్నారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక మనస్తత్వాన్ని బయటపెట్టుకున్నారని ఆ పార్టీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మండిపడ్డారు. సైన్యం ధైర్య సాహసాలు ప్రదర్శించి చైనా సైన్యాన్ని వెనక్కి పంపిస్తే.. చైనా సైన్యం అరుణాచల్ ప్రదేశ్‌లో 2వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని చెప్పడం సరికాదన్నారు. నిజమైన భారతీయులైతే ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారు కాదని



కోర్టు అనడం రాహుల్ గాంధీ విశ్వసనీయతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయనన్నారు. కాంగ్రెస్ నాయకుడిగా ఎంత పరిణితి చెందిన వారని ఆయన ప్రశ్నించారు. చైనా సైన్యం ఆక్రమించిన రాహుల్ గాంధీ భారత వ్యతిరేక మనస్తత్వాన్ని బయటపెట్టడం ఇదే తొలిసారి కాదని విమర్శించారు. 2020 గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణను ఉద్దేశించి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చైనా 2వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, ప్రధాని నరేంద్ర మోదీ దాన్ని సరెండర్ చేశారని ఆరోపించారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై 2022 డిసెంబర్‌లో ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. ఆయన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మాజీ డైరెక్టర్. సైన్యంపై రాహుల్ గాంధీ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అయితే, ఆరోపణలు రాజకీయంగా ప్రేరేపితమి రాహుల్ కొట్టిపడేశారు. ఆ తర్వాత 2023 జనవరిలో జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్‌లోనూ, చైనా మన భూమిని ఆక్రమించిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీకి లక్నో కోర్టు సమన్లు జారీ చేసింది. దాన్ని అలహాబాద్ హైకోర్టు సమర్థించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ సుప్రీంను ఆశ్రయించారు. రాహుల్‌పై లాయర్ వివేక్ తివారీ కేసు దాఖలు చేశారు. రాహుల్ పిటిషన్‌పై దీనిపై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఏజీ మసీహ్‌ల బెంచ్ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టింది. 2వేల చదరపు కిలోమీటర్ల భూమిని చైనా తీసుకుందని మీరు ఎలా తెలుసుకున్నారని ప్రశ్నించింది? మీరు నిజమైన భారతీయులైతే అలా మాట్లాడరు కదా? అని జస్టిస్ దత్తా ప్రశ్నించారు. మీరు అక్కడ ఉన్నారా? మీ దగ్గర ఏమైనా నమ్మదగిన ఆధారాలు ఉన్నాయా? అంటూ ప్రశ్నలు సంధించారు. రాహుల్ గాంధీ తరపున వాదించిన న్యాయవాది సింఘ్వీ వాదనలు వినిపించారు. ఆయన వ్యాఖ్యలను వక్రీకరించారని, సైన్యాన్ని అవమానించే ఉద్దేశం రాహుల్‌కు లేదని తెలిపారు. ఇరువర్గాల వాదనలు సుప్రీంకోర్టు, పరువు నష్టం కేసుపై స్టే ఇచ్చింది. అయితే, రాహుల్ గాంధీ లాంటి నేతలు జాగ్రత్తగా మాట్లాడాలని కోర్టు హెచ్చరించింది.

# రాష్ట్రపతితో గంటల వ్యవధిలో మోదీ, అమిత్ భేటీలు.. అందుకేనా?

**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర హోంమంత్రి అమిత్ షా గంటల వ్యవధిలో ఆదివారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో వేర్వేరుగా రాష్ట్రపతి భవన్‌లో సమావేశమైన సంగతి తెలిసిందే ఈ వరుస భేటీలపై ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడకపోయినప్పటికీ.. పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్రహోదా పునరుద్ధరణ కోసమేనంటూ సోషల్‌మీడియాలో ప్రచారం ఊపందుకుంది. ఆర్టికల్ 370ని రద్దుచేసి ఆరేళ్లు పూర్తవుతున్న తరుణంలో జరిగిన భేటీలతో ఈ తరహా చర్చ మొదలైంది. బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతి ని ప్రధాని మోదీ కలవడం ఇదే తొలిసారి. తర్వాత కొన్ని గంటలకు తర్వాత అమిత్ షా కూడా ముర్ముతో సమావేశమయ్యారు. హోంమంత్రి తర్వాత జమ్మూకశ్మీర్ నేతలను వచ్చి కలిశారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే 370 ఆర్టికల్‌ను కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. సరిగ్గా ఆ తేదీకి రెండు రోజుల ముందే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. కచ్చితమైన గడువు నిర్దేశించనప్పటికీ.. రాష్ట్రహోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఇద్దరూ హామీ ఇచ్చారు. ఇక, బిహార్ ఓటర్ల జాబితాపై జరుగుతున్న



ప్రత్యేక సమగ్ర సవరణ ప్రత్యేక చర్చ కోసం పార్లమెంటులో విపక్షాలు పట్టుబడుతున్న నేపథ్యంలో అటు ప్రధాని.. ఇటు హోంమంత్రి రాష్ట్రపతిని కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే.. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు రాజ్యాంగబద్ధమేనని 2023లో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. "అప్పట్లో పరిస్థితుల దృష్ట్యా ఆర్టికల్ 370ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటు మాత్రమే గానీ.. శాశ్వతం కాదు. దాన్ని రద్దు చేసే అధికారం రాష్ట్రపతికి ఉంది" అని స్పష్టం చేసింది. కాగా.. జమ్మూకశ్మీర్ కు గతేడాది జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ)-కాంగ్రెస్ కూటమి విజయం సాధించగా.. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్‌కు తొలి సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు స్వీకరించారు. అప్పటినుంచి రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం ఆయన డిమాండ్ చేస్తూనే ఉన్నారు. "2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నాను. నేను ఇప్పుడు ఒక కేంద్రపాలిత ప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాను. అప్పుడు రైల్వేశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తికి.. లెఫ్టినెంట్ గవర్నర్‌గా ప్రమోషన్ వచ్చింది. త్వరలో నాకు ప్రమోషన్ వస్తుందని ఆశిస్తున్నా. దీన్ని సరిదిద్దడానికి ఎక్కువ సమయం పట్టదనుకుంటున్నాను" అని మోదీని ఒమర్ నేరుగా ప్రశ్నించిన సంగతి తెలిసిందే.

## ఈనెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**పిల్లలు మరియు కిశోర బాలలకు ఉచితంగా ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడుతుందని, పిల్లలు మరియు కిశోర బాలలకు (ఒక సంవత్సరం నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు) ఉచితంగా ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్ర పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులందరూ వారి పిల్లలకు మాత్రలను అందే విధంగా చూడాలని, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మీ నరసయ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది శివ ప్రతాప్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు

## తీవ్ర చిక్కుల్లో అనిల్ అంబానీ

రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీని కష్టాలు వెంటాడుతున్నాయి. మనీలాండరింగ్ కేసులో ఆయనపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ).. తాజాగా ఈ కేసులో పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసింది. లోన్ ఫ్రాడ్ కేసుకు సంబధించి పలు వివరాలు కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి. మొత్తం 12-13 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిలో వీటిల్లో పబ్లిక్ సెక్టార్‌తోపాటు ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింద్ బ్యాంక్ ఉన్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అనిల్ అంబానీ కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు బ్యాంక్ అధికారులను కూడా ఈడీ ప్రశ్నించే అవకాశం ఉంది. వీరిని లోన్ క్లియరెన్స్‌లకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్, రికవరీ చర్యలను అడగనున్నట్లు తెలుస్తోంది. కాగా అనిల్ అంబానీకి చెందిన పలు కంపెనీలు రూ.17,000 కోట్లకు పైగా నిధులను అక్రమంగా తరలించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులో ఇటీవల అనిల్ అంబాన్నీకి నోటీసులు ఇవ్వగా తాజాగా మరో ఆరుగురికి కూడా నోటీసులు కూడా ఇచ్చింది. గత వారం రూ.3,000 కోట్ల మనీలాండరింగ్ కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారధి బిస్వాల్‌ను ఈడీ అరెస్టు చేసింది.

## ఐదేళ్లలో రూ.7.08లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత..

2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల్లో దాదాపు రూ.7.08లక్షల కోట్ల పన్ను ఎగవేతను కేంద్ర జీఎస్టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారు. ఇందులో దాదాపు రూ.1.79లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మోసాలు ఉన్నాయని కేంద్రం తెలిపింది. ఆర్థిక సహాయ మంత్రి పంక్ చౌదరి లోక్‌సభలో వివరాలను వెల్లడించారు. డేటా ప్రకారం.. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే రూ.2.23 లక్షలకోట్లకుపైగా జీఎస్టీ ఎగవేతను సీజీఎస్‌టీ ఫీల్డ్ అధికారులు గుర్తించారని, 2025 ఆర్థిక సంవత్సరంలో 30,056 జీఎస్టీ ఎగవేత కేసులను గుర్తించినట్లు ప్రభుత్వం లోక్‌సభకు తెలిపింది. ఇందులో సగానికిపైగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించినవే ఉన్నాయని పేర్కొంది. ఈ కేసుల్లో రూ.58,772 కోట్ల పన్ను ఎగవేత జరిగిందని.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2.30 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేత, 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపుగా రూ.1.32లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను గుర్తించారని, 2022 ఆర్థిక సంవత్సరంలో రూ.73,238కోట్లు, 2021 ఆర్థిక సంవత్సరంలో రూ.49,384 కోట్ల జీఎస్టీ ఎగవేత జరిగిందని అధికారులు గుర్తించారు. గడిచిన ఐదేళ్లలో సీజీఎస్టీ ఫీల్డ్ అధికారులు రూ.91,370 కేసుల్లో దాదాపు రూ.7.08 లక్షల కోట్ల జీఎస్టీ ఎగవేతను అధికారులు గుర్తించారన్నారు. ఈక ఆలంలో స్వచ్ఛంద డిపాజిట్ల ద్వారా వసూలు చేసిన పన్నులు రూ.1.29 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. 2021 ఆర్థిక సంవత్సరం నుంచి 2025 ఆర్థిక సంవత్సరం మధ్య 44,938 కేసుల్లో దాదాపు రూ.1.79 లక్షల కోట్ల ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పన్ను ఎగవేత వేసినట్లు కేంద్రం తెలిపింది. కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీఎన్ పన్ను ఎగువేతను నివారించేందుకు వివిధ చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రమంత్రి చౌదరి లోక్‌సభలో తెలిపారు. ఈ-ఇన్వాయిస్ ద్వారా డిజిటలైజేషన్, జీఎస్టీ రివ్యూ తదితర చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే చర్యలన్నీ పన్ను ఎగవేతదారులను పట్టుకోవడంలో సహాయపడుతాయని చౌదరి లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. సవరించిన అంచనాలతో (%=జు%) పోలిస్తే వాస్తవ నికర కేంద్ర జీఎస్టీ వసూళ్లపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు సవరించిన అంచనాలలో 96.7 శాతమని చౌదరి అన్నారు. నికర సీజీఎస్టీలో సీజీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ, పరిహార సెస్ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. 2025 ఆర్థిక సంవత్సరంలో వాస్తవ వసూళ్లు రూ.10.26 లక్షల కోట్లకుపైగా ఉండగా, సవరించిన అంచనాలు దాదాపు రూ.10.62 లక్షల కోట్లు. 2024 ఆర్థిక సంవత్సరంలో నికర సీజీఎస్టీ వసూళ్లు రూ.9.57 లక్షల కోట్లకుపైగా ఉన్నాయి. సవరించిన అంచనాలు రూ.9.56 లక్షల కోట్లలో 100.1శాతం.

## ఎయిర్ ఇండియా విమానంలో.. 'దురదృష్టవశాత్తూ' బొద్దింకలు

**న్యూఢిల్లీ:** ఎయిర్ ఇండియా విమానాలు ఏదో కారణంగా తరచూ వార్తల్లో నిలుస్తున్నాయి. తాజాగా శాన్ ఫ్రాన్సిస్కో నుండి కోల్‌కతా మీదుగా ముంబైకి నడిచే ఎయిర్ ఇండియా విమానం ఏ%×%180లో చిన్న చిన్న బొద్దింకలు కనిపించాయని ఇద్దరు ప్రయాణికులు ఫిర్యాదు చేసిన దరిమిలా వాటిని తొలగించినట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. ఎయిర్ ఇండియా విమానంలోని ఇద్దరు ప్రయాణికులు తమ సీట్ల వద్ద బొద్దింకలు ఉన్నాయని ఫిర్యాదు చేసిన అనంతరం వారి సీట్లు మార్చామని ఎయిర్ ఇండియా తెలిపింది. 'శాన్ ఫ్రాన్సిస్కో నుండి కోల్‌కతా మీదుగా ముంబైకి వెళ్లే ఏ%×%180 విమానంలో, ఇద్దరు ప్రయాణికులు దురదృష్టవశాత్తూ చిన్న బొద్దింకల కారణంగా ఇబ్బంది పడ్డారు. దీంతో తమ క్యాబిన్ సిబ్బంది ఆ ఇద్దరు ప్రయాణికులను ఇతర సీట్లకు మార్చారు. అక్కడ వారు సౌకర్యవంతంగా కూర్చున్నారు. ఇంధన స్టాప్ సమయంలో, మా గ్రౌండ్ సిబ్బంది వెంటనే శుభ్రపరిచే ప్రక్రియను నిర్వహించారు' అని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది. విమానంలో తమ పరిశుభ్రతా చర్యలు కొనసాగుతున్నప్పటికీ, కీటకాలు కొన్నిసార్లు గ్రౌండ్ ఆపరేషన్ల సమయంలో విమానంలోకి ప్రవేశిస్తుంటాయి. ఇటువంటివి జరగకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని ఎయిర్‌లైన్ తెలిపింది, ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నామని పేర్కొంది.

## ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీ తొలగిస్తున్నది: ప్రశాంత్ కిషోర్

**పాట్నా:** ఓటర్ల జాబితా నుంచి ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం (ఈసీ) తొలగిస్తున్నదని జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్ (%ూతీఱంష్ట్రుఅ్ ఖఱంష్ట్రశీతీ%) ఆరోపించారు. అయితే ఓటర్ జాబితాలో పేర్లు ఉన్న వారు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, సీఎం నితీశ్ కుమార్‌ను తొలగించడానికి సరిపోతారని అన్నారు. ఆదివారం ఏఎన్ఐతో ప్రశాంత్ కిషోర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై మండిపడ్డారు. మాట్లాడటానికి ఏ సమస్యలు ఆయనకు కనిపించలేదని, అందుకే ముసాయిదా ఓటర్ల జాబితాలో తన పేరు లేదని తేజస్వీ యాదవ్ అంటున్నారని విమర్శించారు. కాగా, ఓటర్ల జాబితా నుంచి పేర్లను ఈసీ తొలగిస్తున్నదని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. అయితే ఎంతమంది పేర్లు

# 15 నుంచి ఆన్ లైన్లో 700 ప్రభుత్వ సేవలు

-మొదటిపేజీ తరువాయి

కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి." అని సీఎం సూచించారు.

**ఉత్పత్తులకు విలువ జోడింపే కీలకం**

"వివిధ రంగాల్లో రోజువారీగా మారే పరిణామాలకు.. మార్పులకు అనుగుణంగా కార్యక్రమాలు ఉండాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పుల మేరకు ప్రణాళికలు రూపొందించుకోవాలి. మన ఉత్పత్తులకు విలువ జోడింపు అనేదే కీలకం. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుంది. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధానమైన అంశం. జీఎస్డీపీ వృద్ధి అయితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అందించగలం. వివిధ రంగాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చేలా కార్యాచరణ చేయాలి." అని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం ఉద్యాన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్ల రూపాయల జీవీఏ వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమ ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల మేర జీవీఓ జోడించినట్టు అధికారులు వెల్లడించారు.

**రాష్ట్రంలో మెరుగైన జీవన ప్రమాణాలే లక్ష్యం**



ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. "అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. బెటర్ సొసైటీ, బెటర్ లివింగ్ స్టాండర్డ్స్ తీసుకువచ్చేలా ప్రభుత్వ శాఖలు పని చేయాలి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలు ఎలా నిర్దేశిస్తున్నారో పరిశీలించండి. ప్రతీ రంగంలోనూ ఏపీ ముఖ్య భూమిక పోషించాలి. గ్రామస్థాయి నుంచి కుటుంబం వారీగా పర్యవేక్షణ జరగాలి. లబ్దిదారులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్రం ఇచ్చే నిధులకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించండి. ప్రతీ కుటుంబం తాలూకు ఆర్థిక, ప్రజారోగ్య వివరాలు నమోదు కావాలి. ఫారెస్టు గ్రీన్ కవర్, ఎయిర్ క్వాలిటీ, తలసరి విద్యుత్ వినియోగం ఇలా అన్ని అంశాలను ఆయా శాఖలు నమోదు చేయాలి. కేవలం ఆదాయం, సంపద సృష్టికి మాత్రమే పరిమితం కావొద్దు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ప్రతీ విభాగానికీ ఓ ఇండికేటర్**

"వివిధ రంగాల్లో ఫలితాలను సాధించేందుకు ఏ ప్రమాణాల్ని నిర్దేశించుకున్నారనేది కూడా కీలకం. ప్రస్తుతం అవేర్ ద్వారా 42 అంశాలను కొలుస్తున్నాం... వివిధ ప్రభుత్వ శాఖలు కూడా ఇదే స్థాయిలో ప్రమాణాలు నిర్దేశించుకుని ఇండికేటర్లు ఏర్పాటు చేసుకోవాలి. విద్యుత్, రవాణా, జలవనరులు, పరిశ్రమలు, స్వచ్ఛాంధ్ర ఇలా అన్ని విభాగాలూ ఇండికేటర్లను నిర్దేశించుకోవటం ద్వారా మెరుగైన జీవన ప్రమాణాల్ని సాధించే అవకాశం ఉంటుంది. ఈ ప్రమాణాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. ఆగస్టు 15 నుంచి ప్రభుత్వం అందించే 700 సేవలు ఆన్ లైన్ లో అందుబాటులో ఉంచాలి. కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి." అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, సీఎస్ కె.విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సింగపూర్‌లో జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసింది

**అమరావతి :** సింగపూర్ లో గత జగన్ ప్రభుత్వం ఏపీ ప్రతిష్ఠను దెబ్బ తీసిందని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. ఈ ఏడాది చివరకల్లా రాష్ట్రాన్ని లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు పురపాలక శాఖ మంత్రి నారాయణ...గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు...స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐఈఎస్, కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు...ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి...చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలి...స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు,ప్రజలంతా కలిసి పనిచేయాలి...ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు...ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు... స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి సహకారం కావాలి...కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో




అమలుచేసేలా చర్యలు చేపట్టాలి....రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉంది... అవార్డులు సొందిన మున్సిపాల్టీల అధికారులు, సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిం దన్నారు మంత్రి నారాయణ. ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు. మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు...రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం, గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లతో పాటు కొత్తగా కడప, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ ప్లాంట్ లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్ యార్డ్ రహితంగా మారుతుందన్నారు.అలాగే ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం సీవరేజి ట్రీట్ మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటుచేస్తామన్నారు. అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్‌కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.**

2014-19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామని. గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు. దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్న మంత్రి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్ధరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు. సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారని అన్నారు.సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు. అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిం దన్నారు. అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు...తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.

# బెజవాడలో మల్టీలెవల్ పార్కింగ్

**విజయవాడ :** విజయవాడ శివారు యనమలకుదురులో రూ. 30 కోట్లతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ భవనం సిద్ధమైంది. రామలింగేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఒకేసారి 500 కార్లు, 2000 బైక్‌లు నిలిపేలా దీనిని నిర్మించారు. దాత సంగా నరసింహారావు రూ. 70 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. భక్తుల కోసం అన్నదాన భవనం, 50 గదుల కాటేజీ కూడా ఏర్పాటు చేస్తున్నారు. త్వరలోనే ఈ పార్కింగ్ భవనం అందుబాటులోకి రానుంది.విజయవాడలో తొలి మల్టీ లెవల్ సిద్ధమైంది. నగర శివారులో యనమలకుదురు దగ్గర దేవాదాయ శాఖకు చెందిన రామలింగేశ్వరస్వామి ఆలయం దగ్గర ఈ పార్కింగ్ భవనం ఏర్పాటు చేశారు. ఎకరా స్థలంలో రూ. 30 కోట్లతో 3 అంతస్తుల్లో దాత సహకారంతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ పార్కింగ్ ఏరియాలో ఒకేసారి 500 కార్లు, 2 వేల బైక్‌లు నిలిపే అవకాశం ఉంది. యనమలకుదురులోని రామలింగేశ్వ రస్వామి ఆలయానికి భక్తులు ఏటా ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్మించారు.. రాబోయే 50 ఏళ్ల అవసరాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేశారు.భక్తుల వాహనాల పార్కింగ్ కోసం ఈ మల్టీ లెవెల్ భవనం ఉపయోగపడుతుంది. గ్రౌండ్ ఫ్లోర్‌లో కార్లు, ఫస్ట్ ఫ్లోర్‌లో బైక్‌లు పార్క్ చేసేందుకు స్థలం ఉంది. మిగిలిన ఫ్లోర్లలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. యనమలకుదురుకు చెందిన శివ భక్తుడైన సంగా నరసింహారావు ఈ ఆలయం కోసం ఎంతో సేవ చేశారు. ఆయన తన సొంత డబ్బుతో అభివృద్ధి పనులను చేస్తున్నారు.. యనమలకుదురు ఆలయ ప్రాంగణంలో



ఉపాలయాలు, విశాల ప్రదేశాన్ని డెవలప్ చేశారు. గత 20 ఏళ్లుగా ఆయన తన జీవితాన్ని శివాలయం కోసం అంకితం చేయడం గొప్ప విషయం. నరసింహారావు ఆలయానికి ఇప్పటివరకు రూ. 70 కోట్లు ఖర్చు చేశారు. అలాగే అక్కడ ప్రస్తుతం చేపట్టిన పనులకు రూ. 42 కోట్లు కేటాయిస్తున్నారు. ఈ ఆలయంలో రూ. 12 కోట్లతో అన్నదానం కోసం భవనం నిర్మిస్తున్నారు.. అలాగే ఇదే భవనంపైన ఏకంగా 50 గదుల తో కాటేజీ నిర్మాణం జరుగుతోంది. ఈ ఆలయానికి సంబంధించి భవిష్యత్తులో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించాలని నరసింహారావు టార్గెట్ పెట్టుకున్నారు. యనమలకుదురు ఆలయం దగ్గర రెండేళ్ల కిందట మల్టీ లెవెల్ పార్కింగ్ భవన నిర్మాణాన్ని ప్రారంభించామని.. మరో నెలరోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మొత్తం మీద విజయవాడతో పాటుగా ఆ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు ఈ మల్టీ లెవెల్ పార్కింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుంది.

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు జారీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆగష్టు 15 వ తేదీ నుంచి రాష్ట్ర మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక సూపర్ సిక్స్ పథకాలు ఒక్కోక్కటి ప్రజలకు చేరువ చేస్తున్నట్లు తెలిపారు. దానిలో భాగంగానే రాష్ట్రంలోని మహిళలకు అందరికి ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.

**ఈ బస్సుల్లో మాత్రమే..**

ఆగస్టు 15వ తారీఖున ఈ పథకం అమలుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. జనవరి నెలలో కర్నాటక, తమిళనాడు, తెలంగాణలో పర్యటించి అక్కడ అమలు జరుగుతున్న ఫ్రీ బస్సు పథకాన్ని పరిశీలించినట్లు మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు ముందు మహిళలకు ఎన్నో స్కీములు చెప్పామని, దానిలో ఉచిత బస్సు పథకాన్నికి మహిళలు మొగ్గు చూపారు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడి నుండి ఎక్కడికయినా జీరో టికెటింగ్ విధానం అమలు చేస్తున్నట్లు చెప్పారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, అల్ట్రా ఎక్స్ ప్రెస్‌లలో కూడా ఈ పథకం అమలులో ఉటుందని మంత్రి స్పష్టం చేశారు.

## 'లోకేశ్‌కు సీఎం పదవి.. చంద్రబాబు ఇంట్లో గొడవలు'

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబును మించిన అవినీతిపరుడు లోకేశ్. చంద్రబాబు ప్రతీ విషయంలోనూ డ్రామాలు ఆడుతున్నారు. భయంకరమైన కుట్రలకు చంద్రబాబు ఆద్యుడు. ఢిల్లీలో పనిచేసే ఇతర దేశాల విలేకర్లకు నెలవారీ జీతాలు ఇస్తున్నారు. పాకిస్తాన్ జర్నలిస్టులకు కూడా చంద్రబాబు డబ్బులు పంపుతున్నారు. పదే పదే 90 దేశాలు అంటూ చంద్రబాబు మాట్లాడే మాటల వెనుక చాలా కథ ఉంది.

**అందుకే రామోజీకి భూమి..**

చంద్రబాబు మోసాలను సింగపూర్ ప్రభుత్వం గ్రహించిందిఅందుకే ఆయన్ను సింగపూర్ ప్రభుత్వం దూరం పెట్టింది. కుట్రలు పన్నటంలో చంద్రబాబును లోకేశ్ మించి పోయాడు. ఇప్పుడు లోకేశ్ భజన చేయటంలో ఎల్లో మీడియా పోటీ పడుతోంది. పత్రికలను అడ్డం పెట్టుకుని ఎన్టీఆర్ మనుషులను పార్టీకి దూరం చేశారు. తనకు ఇష్టమైన వారిని దగ్గర చేర్చుకుని, ఎన్టీఆర్ టీమ్‌ని వెళ్లగొట్టారు. తాను అడిగిన వందలాది ఎకరాల భూమిని రామోజీరావుకు ఎన్టీఆర్ ఇవ్వలేదు. ఆ కోపంతో ఉన్న రామోజీరావుని చంద్రబాబు దగ్గరకు చేర్చుకున్నారు. ఆ తర్వాత నుండి చంద్రబాబు తన కుట్రలకు మరింత పదును పెట్టారు.

**అన్నింటా బాబు మనుషులే..**

ఎన్టీఆర్ గెలుపు వెనుక నేను ఉన్నానని నాపై కుట్రలు పన్నారు. నన్ను రాజ్యాంగేతర శక్తి అంటూ నాపై ఆరోపణలు చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని బిల్‌గేట్స్‌ని మించిన ధనవంతుడ్ని కావాలని చంద్రబాబుకు కోరిక ఉండేది. అందుకే విపరీతమైన అవినీతి, అక్రమాలు, కుట్రలు చేస్తూ వస్తున్నారు. పరిపాలన చేతగాని చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ బతుకుతున్నారు. తండ్రిని మించిన అవినీతిలో లోకేశ్ మునిగి పోయారు. ఇసుక, మద్యంలో తండ్రీ కొడుకుల అవినీతి తారాస్థాయికి చేరింది. ఇక్కడ సంపాదించిన డబ్బంతా సింగపూర్‌లో పెట్టుబడి పెడుతున్నారు. సీబీఐ, ఈడీ సహా అనేక న్యాయ వ్యవస్థల్లో చంద్రబాబు మనుషులు ఉన్నారు. తాము దోచుకున్న డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారు. ఈ అవినీతి ప్రభుత్వం ఎంతోకాలం నిలవదు' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## మందు బాబులకు గుడ్ న్యూస్

**అమరావతి :** రాష్ట్రంలో మద్యం పాలసీ గడువు మరి కొద్ది రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త మద్యం విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా కొత్త మద్యం విధానాన్ని సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మంత్రి వర్గ ఉప సంఘం నివేదిక ఆధారంగా ఈ కొత్త మద్యం విధానాన్ని అమలు చేయనుంది. మద్యం పాలసీ అంటే ఆదాయం కాదు.. ప్రజల ఆరోగ్యం ముఖ్యమనే విధంగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తుంది. దీంతో అల్కాహాల్ కంటెంట్ తక్కువ ఉండే మద్యం విక్రయాలతో నష్టం తగ్గించ వచ్చునని భావిస్తుంది. అంటే.. మద్యం కారణంగా పేదల ఇళ్లు, ఒళ్లు గుల్లా కాకుండా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో బార్లలో కూడా గీత కార్మిక వర్గాలకు 10 శాతం షాపులు కేటాయించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.

**ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లు..**

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పీజీ వైద్య విద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్లను ఖరారు చేశారు. 7 క్లినికల్ సబ్జెక్టుల్లో 15 శాతం, నాన్ క్లినికల్ సబ్జెక్టుల్లో 30 శాతం రిజర్వేషన్ వారికి కల్పించాలని నిర్ణయించారు. అయితే స్పెషలిస్టుల అవసరాలతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల ఆకాంక్షల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ రిజర్వేషన్లు కల్పించాలంటూ వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

## విశాఖకు మరో ఐదు ఐటీ కంపెనీలు



-మొదటిపేజీ తరువాయి

భూములు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖపట్నంలో ఈ ఐదు కంపెనీలు కలిపి రూ. 19,223 కోట్లు పెట్టుబడులు పెట్టనుండగా.. సుమారుగా 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నట్లు అధికారులు చెప్తున్నారు.సిఫీ ఇన్ఫినిటీ స్పేషెస్ లిమిటెడ్ అనే సంస్థ విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ. 15,226 కోట్లతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఈ నేపథ్యంలో పరదేశీపాలెంలో సిఫీ సంస్థకు ఎకరా 50 లక్షల రూపాయల చొప్పున 25 ఎకరాలు కేటాయించారు. అలాగే మధురవాడ ఐటీ సెజ్‌లో ఎకరా కోటి రూపాయల చొప్పున 3.6 ఎకరాలు కేటాయించారు. ఈ పెట్టుబడుల ద్వారా 600 మందికి ఉపాధి దక్కనుంది. ఇక సత్వ డెవలపర్స్ అనే సంస్థ విశాఖలో రూ. 1500 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. ఈ నేపథ్యంలో మధురవాడలో ఎకరా కోటిన్నర చొప్పున 30 ఎకరాలు కేటాయించారు. సత్వ పెట్టుబడులతో సుమారుగా 25 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ నేపథ్యంలో విశాఖపట్నం ఐటీ సెజ్‌లో ఎకరా 99 పైసల చొప్పున 10.29 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ పెట్టుబడులతో పదివేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు మధురవాడలోని హిల్-2లో 45 సెంట్లు, రుషికొండ ఐటీ పార్క్‌లో 4 ఎకరాలు మొత్తంగా ఎకరా రూ. 4.05 కోట్లతో 4.45 ఎకరాలు కేటాయించారు. పేనమ్ పీపుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 207.5 కోట్ల పెట్టుబడి పెడుతోంది. దీనిద్వారా 2,500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇక బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఎండాడ వద్ద ఎకరా రూ. 1.5 కోట్ల ధరతో 10 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. బీవీఎం ఎనర్జీ సంస్థ రూ. 1,250 కోట్ల పెట్టుబడితో 15000 మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

# శ్రీ కామాక్షి సమేత ఉల్లంగేశ్వరస్వామి ఆలయం దుస్థితి

**నందలూరు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** నందలూరు మండల కేంద్రంలో వున్న ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన శ్రీ శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయంకు కూతవేటు దూరంలో వున్న శ్రీ కామాక్షీ సమేత ఉల్లంగేశ్వర స్వామి అలయంను ఇలా నిర్మిస్తారు అని తెలిసి వుంటే అసలు ఇక్కడ చోళరాజులు,మట్టి రాజులు ఈ ఆలయమే నిర్మించే వారు కాదు ఎమో.ఈ ఆలయంను ఎంత చక్కగా గతంలో రాజులు నిర్మించారు అంటే మాటల్లో వర్ణించలేం.వందల సంవత్సరాలు చెక్కు చెదరని ఆలయం చూస్తే ఈ ఆలయం అనాడు ఎంత వైభవంగా ఈ ఆలయంలో పరమేశ్వరుడు పూజలు అందుకున్నారో చెప్పవచ్చు. ఈయన భక్తులు కొరిన కోర్కెలు తీర్చే దేవుడు.ఈ ఆలయం ప్రముఖ పుణ్యం క్షేత్రం శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయం ప్రక్కనే వుండటంతో శ్రీ సౌమ్యనాథుని దర్శించుకొనే భక్తులు ఉల్లంగేశ్వర స్వామిని దర్శించుకొనే వారు.ఈ ఆలయంలో మహా శివరాత్రి, కార్తిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగేవి.అటువంటి స్వామికి ఏదో నీడ కల్పిచం అన్నట్లు ఈ ఆలయంను కాంట్రాక్టర్ రాతి నిర్మాణంతో కాకుండా ఇటుకలతో ఎదో నిర్మిచం అంటే నిర్మించం అన్నట్లు వేశారు. ఒకప్పుడు గొప్ప రాతి శివాలయంను చూసిన నేడు ఇలా ఆలయ పనులు అర్ధంలో అపేసింది చూస్తుంటే కడుపు తరుక్క పోతుంది.గతంలో దేవదాయ శాఖ రు.50 లక్షలతో ఈ ఆలయం పనులు చేశాం అన్నారు,ఆ డబ్బుతో ఆలయ నిర్మాణం సగం వరకే సరిపోయాయి మిగాత నిర్మాణంకు ప్రస్తుత రాజ్యసభ సభ్యులు రఘునాథ రెడ్డి గారు ఆలయ నిర్మాణం కోసం ముందుకు వచ్చిన ఆలయ నిర్మాణం కొనసాగిన అది పూర్తి స్థాయిలో జరగలేదు.ఇప్పటికైన దేవాదాయ శాఖ అధికారులు ఈ ఆలయంను పూర్తి చేసి రాబోయే కార్తిక మాసంకు పూర్తి స్థాయిలో పూజలు భక్తుల సమక్షం జరిగేల చర్యలు చెపట్టాలని అడుఅడుగుతున్నాం ,లేదంటే ఆ పరమశివుని భక్తుల ఆగ్రావేశాలకు గురికాక తప్పదు.







## పులివెందుల జెడ్పి.టి.సి ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు





**పులివెందుల ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** ఆగస్టు 12 తేది న పులివెందుల మండలంలో జరగబోవు ఎన్నికకు సంబంధించి మండలం లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు సోమవారం పరిశీలించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బంది కి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పులి వెందుల డి.ఎస్పీ మురళి నాయక్, సి.ఐ లు ఉలసయ్య, వెంకటరమణ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సింహాచలం అప్పన్న ఆశీస్సులు తీసుకున్న లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ టీం

**అన్నవరం జులై 4 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి, సన్నాహాలు చేస్తున్నాము దీంట్లో భాగంగా వికలాంగులకు అనాధాశ్రమానికి నిరుద్యోగ ఉపాధి, ఆరోగ్యపరంగా, పలు సమస్యలపై ఉన్నటువంటి వారికి లోకేష్ ప్రజాశక్తి ఫౌండేషన్ అండగా ఉంటదని అధ్యక్షులు చదరం తులసి రామ్ తెలిపారు , ఇప్పటికే అన్నవరం సత్యనారాయణ స్వామి అనకాపల్లి నూకాలమ్మ ఆలయం వద్ద పోస్టర్ లాంచింగ్ చేయడం జరిగింది అదే విధంగా ఈరోజు విశాఖ జిల్లా సింహాచలం అప్పన్న స్వామి సన్నిధిలో స్వామివారి ఆశీస్సులు తీసుకొని కార్యచరణ మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కలపాల శ్రీనివాసరావు , రాష్ట్ర కోఆర్డినేటర్ గోపిశెట్టి గోపి , మహిళా అధ్యక్షురాలు పద్మ గారు, కోశాధికారి శేఖర్ ఆడిటర్ యువరాజు , కాకినాడ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ అల్లూరి జిల్లా అధ్యక్షులు రాజేష్ మన్యం జిల్లా అధ్యక్షులు నాగరాజు తూర్పుగోదావరి జిల్లా గాది జోగారావు, కడిమి




హరికృష్ణ, కసిరెడ్డి రవి నాయుడు, సూరెడ్డి చిరంజీవి కళ్యాణ్, ప్రసాద్, కొలయప్ప తదితరులు పాల్గొన్నారు

# ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన సిపిఎం నాయకులు

**గోపవరం ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్)** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు బద్వేల్ రెవిన్యూఆర్డీవో ఆఫీస్ దగ్గర ధర్నా చేయడమైనది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జిల్లాసిపిఎం కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాశినాయన మండలంలో లోని కొన్ని గ్రామాలలో భూములు కబ్జాలకు గురవుతున్నాయి. 300 వందల సంవత్సరాల నుండి పేదవాలు ఉన్నారు కనీసం ఎకరంభూమిలేని నిరుపేదలు చాలామంది ఉన్నారు!. భూమి పంచకుండా. ఫారెస్ట్ రేంజ్ కి అప్పగించాలని ప్రభుత్వం చూస్తుంది. బడుగు బలహీన వర్గాలు పైన ఈ ప్రభుత్వాలకు. చిన్న చూపు అందుకే మా భూమి మాదే అనే కార్యక్రమం మీద ఉద్యమం చేపట్టి . భూమి లేని వారికి భూమినీ కల్పించాలని. ఒక్కొక్కరికి మూడు ఎకరాలు చొప్పున. ఎస్సీలకు ఎస్ టి లకు పేద రైతులకు ప్రతి ఒక్కరికి భూమిని పంచాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అలాగే భూమిని పంచనిచో మేము భూ పోరాటం చేసి ఎర్రజెండాలు నాటి ఆ భూమి పేదల ద్వారానే మేము సాగు చేయిస్తాం. అని ఆయన అన్నారు. ఇలాగే పెద్ద పెద్ద వాళ్ళు కబ్జాలు పాల్పడి భూములు అక్రమంగా ఆక్రమించుకొని ఆ భూమి చుట్టూ కంచెలు వేసుకొని. వేల కోట్లు పలికే ఆ భూములు పేదవాళ్లకు చెందకుండా పెద్దవాళ్లు పంచుకుంటున్నారు. పేదవాడు పేదవాడిగిన మిగిలిపోతున్నాడు. పెద్దవాళ్లు ఇంకా పెద్దవాళ్ళు అయిపోతున్నారు. ఇదేనా ఈనాటి సమానత్వము ఇదేనా ఈనాటి పేదవాడికి జరిగే న్యాయము. అందుకే పేద వాళ్ళ తరఫున సిపిఎం పార్టీ ఎప్పటికీ పోరాడుతుంది పేదల పక్షాన




నిలబడుతుంది అందుకే మేము భూ పోరాటం చేసి మా వంతుగా మేము న్యాయం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని ఆయన అన్నారు.

## మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల్లో పాల్గొన్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేంద్ర గౌడ్



**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్. జీతేంద్ర గౌడ్ సోమవారం అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తండ్రి అయినటువంటి మండలి వెంకట కృష్ణ రావు శతజయంతి వేడుకలలో అవనిగడ్డ పట్టణం నందు పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ని, మరియు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉప సభధిపతి రఘురాం కృష్ణంరాజు, అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తో కలిసి ముచ్చటించి న అనంతరం ఏర్పాటుచేసిన విందులో పాల్గొనడం జరిగింది.


## నూతనంగా మంజూరైన ఫించన్లు పంపిణీ



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది లబ్దిదారులకు నూతన ఫించన్లు మంజూరు చేసింది. ఈ మేరకు ఆమదాల వలస మండలం కొత్త వలస గ్రామంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా నూతనంగా మంజూరైన ఫించన్లు ను లబ్దిదారులకు అందజేశారు. ఇంటింటికీ వెళ్ళి వారికి ఫించన్లు అందజేయగా వారి కళ్లలో ఆనందం స్పష్టమైందని ఈ సందర్భంగా నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురుగు బెల్లి మోహనరావు, మాజీ ఉపసర్పంచ్ ప్రాణానికి అప్పన్న, వార్డు మెంబర్ శ్రీనివాసరావు సింహాద్రి హనుమంతు కృష్ణారావు జి ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణి , గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.


## జనసేన అభ్యర్థి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరణ

**రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి ఆదేశాలతో నామినేషన్ వెనక్కి పోత్తు ధర్మం పాటించిన రాటాల రామయ్య**



**రాజంపేట ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట మండలం ఉప ఎన్నిక జడ్పీటీసీ జనసేన అభ్యర్థిగా రాటాల రామయ్య నామినేషన్ వేయగా, జనసేన పార్టీ అదేసాల మేరకు కూటమి ప్రభుత్వం టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీల పొత్తు ధర్మంతో కలిసి పోటీ చేస్తుండడంతో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో రాటాల రామయ్య నామినేషన్ పత్రాన్ని వెనక్కి తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి పోటీ చేస్తున్నారని, ఒత్తు ధర్మాన్ని పాటించి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కూటమి తరపున అన్ని పార్టీలు కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలని, అందరం కలిసి పని చేస్తే గెలుపు సులువు అవుతుందని ఆయన తెలియజేశారు. నామినేషన్ ఉపసంహరించుకున్న ప్రతి ఒక్కరూ తమ సంపూర్ణ మద్దతు టిడిపి అభ్యర్థికి అందించాలని ఆయన కోరారు.


## గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మండిపల్లి



**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రాయచోటి రూరల్ వరిగ గ్రామం, బలిజపల్లి లోని కొండేటి ఆంజనేయులు నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొని, వారు ఇచ్చిన విందులో పాల్గొన్న నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు.

## ఒంటిమిట్ట జెడ్ పి టి సి ఉప ఎన్నికలలో వైఎస్ఆర్ సిపి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**ఒంటిమిట్ట ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** ఒంటిమిట్ట జెడ్ పి టి సి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఒంటిమిట్ట మండలంలోని కోనరాజుపల్లె పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో వైఎస్ఆర్ సిపి జెడ్ పి టి సి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి తో కలసి పాల్గొన్న వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ రెడ్డి లు.

## స్పౌజ్ ఫించన్లతో.మహిళలకు ఆసరా

**– టిడిపి నాయకులు మొకర నూకరాజు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నూతనంగా మంజూరు చేసిన స్పౌజ్ ఫించన్లతో మహిళలకు ఆసరా లభిస్తుందని టిడిపి నాయకులు మొకర నూకరాజు అన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం నాడు పొందూరు మండలం కేశవదాసు పురం గ్రామంలో నూతన స్పౌజ్ ఫించన్లను ఇంటికీ వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా పేదలకు అండగా నిలుస్తుందన్నారు. భర్త మరణంతో ఆసరా కోల్పోయిన మహిళలకు ప్రభుత్వం స్పౌజ్ పింఛన్లను అందజేసి చేయూత అందించిందన్నారు.. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# జగన్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు మహర్దశ

**దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్ రెడ్డిగారిపల్లెలో శ్రీరామదూత అభయహస్త ఆంజనేయ స్వామి,ధ్వజ, విఘ్నేశ్వర, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి, నాగులు విగ్రహ ,శిఖర ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా నిర్వహించిన పూజలలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రామాపురం ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** జగన్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్ రెడ్డిగారిపల్లెలో శ్రీరామదూత అభయహస్త ఆంజనేయ స్వామి ధ్వజ విఘ్నేశ్వర వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి నాగులు విగ్రహ ,శిఖర ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా సోమవారం నాడు నిర్వహించిన పూజా కార్యక్రమాలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి వారి చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి, తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలు మంజూరు చేయించడం జరిగిందని, నియోజక వర్గంలోని పలు పెద్ద ఆలయాలకు పెద్ద ఎత్తున సి జి ఎఫ్ నిధుల మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడు చుండడం సంతోషంగా ఉందన్నారు. దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించిన ఓబులరెడ్డిగారిపల్లె వాసులు సుద్దమల్ల గ్రామంలోని ఓబుల్ రెడ్డిగారిపల్లె లో రామదూత అభయహస్త ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ 22 లక్షల నిధులను మంజూరు చేయించడంతోపాటు ఆలయ నిర్మాణంలో మీవంతు కృషి



,సహకారం అభినందనీయమంటూ మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి దుస్సాలువలుతో ఘనంగా సత్కరించారు.

# మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన న్యాయవాదులు

**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి )** రాయచోటి లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని పలువురు న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో న్యాయవాదులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలపై చర్చించారు. ఇందుకు స్పందించిన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం న్యాయవాదుల బాధ్యత అని, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై జరుగుతున్న దాడులను చట్టపరంగా ఎదుర్కొనాల్సిన అవసరం ఉందన్నారు. అంతేగాక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వ చర్యలను నిలదీయడానికి న్యాయవాదులు ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. న్యాయవాదులు తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి




లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, న్యాయవాదులు హిదయాతుల్లా, రాజశేఖర్ రెడ్డి,రామ్ కుమార్, వెంకటేశ్వర్లు, పవనీష్ రెడ్డి,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలపై బారాలు మోపడానికే స్మార్ట్ మీటర్లు వ్యవహారం

**సిపిఐ ( ఎంఎల్) లిబరేషన్**
**అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరు విశ్వనాథ్**

**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** ప్రజలపై భారాలు మోపడానికే స్మార్ట్ మీటర్లను తెస్తున్నారని సిపిఐ( ఎంఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు స్థానిక సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సహజ వనరులను దేశ ప్రజల రాజ్యాంగ బద్ధహక్కులను చట్టాలను ఆదాని అంబానీ లాంటి కార్పొరేటర్లకు తాకట్టు పెట్టారని అందులో భాగంగానే గిరిజనులపై దళితులపై మహిళలపై రైతులపై కార్మిక వర్గంపై దాడులను తీవ్రతరం చేశారని ఆయన అన్నారు మోడీ ప్రభుత్వం విధానాలను తూచా తప్పకుండా రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు విద్యుత్ సంస్థలను ఆదాని కంపెనీకి దార దత్తం చేస్తూ ఆదానికి చెందిన స్మార్ట్ మీటర్లను అమర్చి ప్రజలపై ప్రత్యక్ష దోపిడీకి పాల్పడుతుందని ఆయన విమర్శించారు కచ్చితంగా ఆదాని స్మార్ట్ మీటర్లను ప్రజలంతా వ్యతిరేకించి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను ఆనాటి ప్రతిపక్ష నాయకులు నారా లోకేష్ ప్రజల తరఫున స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించడం జరిగిందన్నారు అంతే కాకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తే మీటర్లను పగలగొట్టండి అని రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు అయితే అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు అదే స్మార్ట్ మీటర్లను స్వాగతిస్తూ ప్రజలపై భారాల మోపడానికి సిద్ధంగా ఉండడం దారుణం అన్నారు ప్రజలందరూ కూడా స్మార్ట్ మీటర్ల పై చాలా జాగ్రత్తగా ఉండి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ఆయన కోరారు అయినప్పటికీ కూడా బలవంతంతో అధికారులు ప్రజల ఇండ్ల వద్దకు వచ్చి మాట




మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు పి రమణ పార్టీ సభ్యులు రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**
**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, మరియు టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

**రాయచోటి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

**అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీదారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

వీరబల్లి మండలానికి చెందిన ఆంజనేయులు తనకు తనకు 65 సంవత్సరాలని ఎటువంటి స్థిర చరాస్తులు లేవని తనకు



వృద్ధాప్య పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. రైల్వే కోడూరు మండలానికి చెందిన కళ్యాణి తమ హౌస్ హోల్డ్ మ్యాపింగ్ లో పక్క ఇంటివారిని కూడా చేర్చారని వారిని తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు.రాయచోటి మండలానికి చెందిన చంద్ర మరియు అరుణలు తమకు సొంత ఇల్లు లేదని ప్రభుత్వం నుండి ఇంతవరకు అందలేదని తమది నిరుపేద కుటుంబమని ప్రభుత్వం నుండి స్థలాన్ని కేటాయింపు చేసి ఇంటిని కట్టుకునేలా చూడగలరని జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు.

## కె ఈశ్వర్ రెడ్డి,షడ్రక్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించాన సిపిఎం పార్టీ

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కె ఈశ్వర్ రెడ్డి 46వ వర్ధంతి మరియు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ డి షడ్రక్ గారి 5వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ తరఫున నివాళులు అర్పించారు , కె ఈశ్వర్ రెడ్డి,షడ్రక్ గారి చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం సిపిఎం మండల కన్వీనర్ జి ,శ్రీరాములు మాట్లాడుతూ,కామ్రేడ్ షడ్రక్ కర్నూలు జిల్లాలో మూడుసార్లు ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేశారు ఆయన విద్యార్థి దశ నుండి అలుపెరగని పోరాటాలు చేసి కార్మిక నాయకునిగా పెద్ద పేరు తెచ్చుకున్నారు పేపర్ మిల్లు ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కార్మికుల హక్కుల కోసం తన ఉద్యోగాన్ని కూడా వదిలేసి కార్మికుల కోసం కార్మిక నాయకుడిగా ఎదిగారు అలాంటి మహానుభావుడు మన మందు లేకపోవడం చాలా బాధాకరం జిల్లాలో సిపిఎం పార్టీని ఎంతో పట్టుదలతో ముందుకు నడిపించారు అలాంటి మహానుభావుని ఆశయాలను ముందుకు నడిపిద్దామని నాయకులన్నారు అనంతరం పార్టీ సభ్యులందరూ మాజీ ఎమ్మెల్యే కే ఈశ్వర్ రెడ్డి మరియు షడ్రక్ గారికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో జి,శ్రీరాములు సిపిఎం మండల కమిటీ సభ్యుడు రంగస్వామి, మరియు పార్టీ సభ్యులు, ఆశ,అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు



## సుపరిపాలనకు తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం



**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** ఏడాదిలోని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడ జరిగినది– తెలుగుదేశం పార్టీ మండల2 క్లస్టర్ ఇంచార్జ్ కసినేని మహేంద్ర నాయుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ( యువగళం రథసారథి) శ్రీ నారా లోకేష్ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాధవరం గ్రామం కస్పాలో రాజంపేట పార్లమెంట్ ఐటిడిపి కార్యనిర్వహణ కార్యదర్శి కసినేని మహేంద్ర నాయుడు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను,చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు . ఈ కార్యక్రమంలో మాధవరం గ్రామ నాయకులు పుల్లగూర రామాంజులు, జగన్, శ్రీను మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెలాఖరులోగా అధిష్టానం ప్రకటించే అవకాశం

**రాజంపేట టిడిపి ఇంచార్జ్**

**రాజంపేట ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రాజంపేట టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం వైకాపా తీర్థం పుచ్చుకున్న తర్వాత తల్లి లేని బిడ్డల్లాగా మారిన రాజంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలకు మనోభావాలను గౌరవిస్తూ ఇన్చార్జిను ప్రకటించే అవకాశం ఉంది. ఇప్పటికే పలువురి పేరిట సర్వేలు, ఇంటిలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకొని అధిష్టానం పరిశీలించింది. అఖండ మెజారిటీతో గెలవాల్సిన రాజంపేట సీటును టిడిపి కోల్పోవడం, ఏడాది పూర్తయిన అధికారికంగా ఇన్చార్జిను ప్రకటించకపోవడం వంటి పరిణామాలకు అధిష్టానం చెక్ పెట్టే యోచనలో ఉంది. పలువురు ఆశాభావులు పోటీపడుతున్న తరుణంలో నియోజకవర్గం వర్గాలుగా మారక ముందే ఇన్చార్జిను ప్రకటించి పార్టీని బలోపేతం చేసే దిశగా అధిష్టానం అడుగులు వేస్తోంది. ఆగస్టు నెలకి లేదా సెప్టెంబర్ నెలలో అధికారికంగా ఇన్చార్జిను ప్రకటిస్తున్నట్లు సమాచారం.ద




## లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**ఆగస్ట్ 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను, సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిసారు.. దుశ్శాలువాతో సత్కరించారు.అనంతరం తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేసి గౌరవించారు. అలాగే లోక్ సభను సమర్థవంతంగా నిర్వహిస్తున్న స్పీకర్ ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ద

## గోవర్ధనగిరి గ్రామం అంగన్వాడి సెంటర్లో 1.2.3 వ తల్లిపాల వారోత్సవాలు





**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 04** వెల్దుర్తి ప్రాజెక్ట్ గోవర్ధనగిరి గ్రామం అంగన్వాడి 2వ సెంటర్ సూపర్వైజర్ బి సరస్వతి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరిగింది ప్రభుత్వం ఆగస్టు 1తేది నుండి 7తేది వరకు బాలింతలకు గర్భవతులకు చిన్న పిల్లలకు మంచి ప్రోటీన్లు ఆరోగ్యం అందించాలని సదుద్దేశంతో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభించింది సూపర్వైజర్ బి సరస్వతి మాట్లాడుతూ పుట్టిన గంటలోపే మురుగుపాలు తాపాలి కనీసం 6 నెలలు వచ్చేవరకు తల్లిపాలు తాపించాలని అందులో ఉన్న 90% ప్రోటీన్స్ పిల్లలకు ఎదుగుదలకు తోడు పడతాయని. తల్లిపాలు బిడ్డకి దేవుడిచ్చిన వరం అమృతం తో సమానం తల్లిపాల వలన పిల్లలకు మేధశక్తి పెరుగుతుంది. నిమోనియా విరోచనాలు లాంటి వ్యాధులు తో పోరాడే శక్తి కల్పిస్తుందిలి మహిళా పోలీస్ ఛాయాదేవి మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల గురించి కలిగే నష్టాల గురించి వివరించడం జరిగింది అందువలన ఎక్కడన్నా బాలయ్య వివాహాలు జరుగుతే తెలియజేయాలని ప్రజలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ పద్మావతి మహేశ్వరి నాగమద్దమ్మ పి పెద్దమ్మ అంగన్వాడి హెల్పర్స్ గర్భవతులు బాలింతలు పిల్లలు గ్రామ పెద్దలు మొదలగు వారు పాల్గొన్నారు

# యువత స్వయంకృషితో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి...

**రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులో రెటీనా పెయింట్స్ లిమిటెడ్ ప్రారంభ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**

**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** యువత స్వయంకృషితో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులోగాలివీడు మండలం నూలివీడు సర్పంచ్ పెద్ద ఉమాపతి రెడ్డి కుమారుడు ఉమా శంకర్ రెడ్డి చే నూతనంగా ఏర్పాటైన రెటీనా పెయింట్స్ లిమిటెడ్ ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన రాయచోటిలో నూతనంగా వ్యాపారకేంద్రాలు ,హోటల్స్, పలు షాపింగ్ మాల్స్ అభివృద్ధి చెందుతుండడం హర్షణీయమన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన సేవలు



అందించి మన్ననలును పొందాలని నూతనంగా పెయింట్స్ షాప్ ను ఏర్పాటు చేసిన ఉమా శంకర్ రెడ్డి కి శ్రీకాంత్ రెడ్డి సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, పట్టణ వైఎస్ఆర్ సిపి కన్వీనర్ నవాజ్, గాలివీడు మండలం లోని సర్పంచులు కేశవ రెడ్డి, రామాంజులు రెడ్డి, వెంకటాద్రి,



ఎంపిటిసి లు చిన్నరెడ్డి , అమానుల్లా, మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి, నాయకులు గుమ్మా అమరనాధ రెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జి బాబు, భానుమూర్తి రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి,ఓబులేసు ,వాటర్ షెడ్ చైర్మన్ లు రమణా రెడ్డి, పెద్దరెడ్డన్న, ఆంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు శిశువుకు అమృతతుల్యం

**ఆగస్ట్ 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. డి. ఉమాదేవి శ్రీనివాస మంగాపురం రోడ్డు, ఎస్వీ నగర్ లోని అంగన్వాడి కేంద్రం నందు స్వయం సహాయక సంఘ మహిళలకు మరియు బాలింతలకు 04-08- 25వ తేదీన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. డి ఉమాదేవి తల్లిపాల విశిష్టతను గురించి వివరిస్తూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుంచి 7 వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారని 2025 వ సంవత్సరం తీమ్ " తల్లిపాలు ఇవ్వడానికి ప్రాధాన్యత ఇవ్వండి స్థిరమైన మద్దతు వ్యవస్థను సృష్టించండి" అని తెలిపారు. శిశువుకు ఆరోగ్యమైన పెరుగుదల, సక్రమమైన అభివృద్ధికి తల్లిపాలు ఒక వరం, సురక్షితం, పౌష్టికాహారం, అన్ని పోషకాలు అందించి చిన్న వయసు నుండి ఎలాంటి తీవ్రమైన వ్యాధులు రాకుండా రక్షించే అమృతం. బిడ్డ మానసిక ఆరోగ్యం పెరుగుదల, ప్రారంభ మెదడు తల్లిపాలు తీసుకోవడం వల్ల చక్కగా



అభివృద్ధి చెందుతుందని వైద్య నిపుణులు అంటున్నారని తెలియజేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, రొమ్ము క్యాన్సరు మరియు అండాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని తెలిపారు. తల్లిపాలలో ఉన్నటువంటి పోషకాలను వివరిస్తూ, శిశువుకి అవి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియజేశారు. ప్రపంచానికి ఆరోగ్యవంతులు, శక్తివంతులు అయిన శిశు



వులను అందించవలసిన బాధ్యత తల్లులపై ఉంది కనుక తల్లిపాల ప్రాముఖ్యతను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్ డాక్టర్ ఎం ఇంద్రాణి, అంగన్వాడీ టీచర్ ప్రభ ఏఎన్ఎం ఇతర సిబ్బంది స్వయం సహాయక సంఘ మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానం వల్ల పేద విద్యార్థులు విద్య కు దూరం

**- ప్రభుత్వ విద్యా రంగాని పరిరక్షణ కై పోరాటాలు ఉధృతం చేయాలనీ ఎస్ఎఫ్ఐరాష్ట్ర కార్యదర్శి ప్రసన్న కుమార్ పిలుపు**

**ఆగస్ట్ 4 తిరుపతి జిల్లా ప్రతినిధి** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరుపతి జిల్లా ప్లినరీ సమావేశం మేక్ మై బేబీ జీనియస్ పాఠశాల సెమినార్ హాల్ నందు జరిగింది. ఈ ప్లినరీ కు అధ్యక్ష వర్గం గా జిల్లా అధ్యక్షులు అక్బర్, వినోద్, గీత వహించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ఎం ఈ పి ద్వారా దేశంలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులు లక్షలాది మంది విద్యకు దూరమైనారని విమర్శించారు. అనేక పాఠశాల లు మూసి వేయబడ్డాయని దీనివల్ల విద్యార్థులు విద్యకు దూరమయ్యారని తెలిపారు. విశ్వవిద్యాలయాలలో పోస్టులు ఖాళీ వి భర్తీ చేయక యూనివర్సిటీలన్నీ కూడా స్వయం ప్రాతిపదికత కోల్పోయి ఐసీయూలో ఉన్నాయని తెలిపారు. ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాల మార్పుతో భారత దేశ వాస్తవ చరిత్రను వక్రీకరించి విద్యార్థులకు మోసం చేస్తుందని ఇలాంటి ఎన్సీఈఆర్టీ దేశానికి ఏ విధంగా సంకేతం ఇస్తుందని ప్రశ్నించారు. దేశంలో విద్య అనేది నేడు వ్యాపారం గా మారి సంతలో సరుకుల్లాగా మారిపోయిందని ఇలాంటి విద్యా వ్యవస్థ కొనసాగడం పేద విద్యార్థులకు చదువును దూరం చేయడంలో భాగమేనని తెలిపారు. మన రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు గారు విద్యలో విప్లవం తీసుకురావాలని కళలు కంటున్నారని,కానీ ప్రభుత్వ విద్యారంగాని నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులను కూడా



చదువు కు దూరం చేసేటువంటి సంస్కరణలు అమలు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాథమిక పాఠశాలలను మూసివేయడం ద్వారా ఆ విద్యార్థులు డేట్ పరిశీలిస్తే నేటికి బడి బయటనే ఉన్నారని అన్నారు. ఉన్నత విద్యలో కూడా సంస్కరణల పేరుతో గందరగోళంగా ఉందని నేటికీ పీజీ డిగ్రీ అడ్మిషన్స్ మొదలు పెట్టకపోవడం ఉన్నతాధికారుల నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ఈ విధానాల వల్ల పేద విద్యార్థులు అందరూ కూడా చదువుకు దూరంగా ఉన్నటువంటి పరిస్థితి ఉందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగత్ రవి జిల్లా ఉద్యమాల రిపోర్ట్ ని ప్రవేశపెట్టారు. జిల్లాలో ప్రభుత్వ వసతి గృహాలలో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటి సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని, తిరుపతి నగరంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల దోపిడీ వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడిందని, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో స్థానిక సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులకు భారమైనటువంటి స్వయం లాంటి కోర్సులను రద్దు చేసే విధంగా కృషి చేసిందని తెలిపారు. ఈనాడు



సన్నివేశాలు భవిష్య ఉద్యమాల కోసం ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. తీర్మానాలు :- - ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలు తిరుపతి నగరంలో ఏర్పాటు చేయాలి.- చంద్రగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. - పాకాల లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనాలను తక్షణమే నిర్మించాలని - జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు కొత్త భవనాలు నిర్మించి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని - జిల్లాలో ప్రభుత్వ కళాశాల హాస్టల్ కు సొంత భవనాలు నిర్మించాలని - విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ ప్రొఫెసర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని - యూనివర్సిటీలకు స్వయం ప్రతిపదిక గుర్తింపు ఇవ్వాలని - సూళ్లూరుపేట నాయుడుపేట వెంకటగిరి తిరుపతి సిటీ లో విద్యార్థులకు అనుగుణంగా కొత్త హాస్టల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పై భవిష్యత్తు లో ఎస్ఎఫ్ఐ పోరాటాలకి సిద్ధమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్,తేజ సహాయ కార్యదర్శిలు ఉమేష్ జిల్లా నాయకులు నరసన్న శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లి భూములకు త్వరలో పరిష్కారం...

**రైతులు అధైర్యాపడవద్దు..**

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ..**

**ఆగస్ట్ 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శెట్టిపల్లి భూములకు త్వరలోనే పరిష్కారం చూపుతామని రైతులు అధైర్యాపడవద్దని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. శెట్టిపల్లి భూముల రైతులకు,ఫ్లాట్స్ కొనుగోలుదారులకు న్యాయం చేయాలంటూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం తుడా కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. విషయం తెలుసుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి వెంటనే అక్కడికి చేరుకుని వారితో చర్చించారు. తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన వెంటనే శెట్టి భూముల్లో పర్యటించడం జరిగిందని సమస్యను పూర్తిగా తెలుసుకున్నానని తెలియజేసారు. అయితే ప్రస్తుతం శెట్టిపల్లి భూములు కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉన్నాయని ఇంకను తుడాకు బదిలీ కాలేదని తెలియజేశారు. త్వరలో జరుగు రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో శెట్టిపల్లి



భూముల వ్యవహారాన్ని చర్చించి భూములు తుడాకు బదిలీ ఏవిధంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. తుడాకు బదిలీ అయిన వెంటనే రైతులు అధికారులు సమక్షంలో సమస్యను పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. తుడా చైర్మన్ హామీతో నిరసనకారులు తమ నిరసనను విరమించారు. నిజాయితీపరుడు, ఇచ్చిన మాట తప్పని వ్యక్తిగా పేరొందిన డాలర్స్ దివాకర్ రెడ్డి శెట్టిపల్లి భూముల సమస్యను పరిష్కరిస్తారన్న నమ్మకం తనకు ఉందని వామపక్ష పార్టీల నాయకులు అన్నారు. సెట్టిపల్లి భూముల పరిష్కారాని కోసం చొరవ చూపుతున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాత పోలవరం రామాలయం పునః నిర్మాణం నిమిత్తం సేకరించిన విరాళాలను కమిటీకి అందజేసిన

**పోలవరం ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి**



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు 4** పాత పోలవరం రామాలయం పునః నిర్మాణం నిమిత్తం విరాళముగా భీమవరం తాడినాడ వాస్తవ్యులు గాదిరాజు శరత్ రాజు,సుకన్య దంపతులు రూ.50,116/- మరియు వైజాగ్ వాస్తవ్యులు గోలి గణేష్ సింధు దంపతుల కుమార్తె శ్రీనిఖ పేరున రూ.25,000/- ఇచ్చారని అలయ కమిటీ సభ్యులు దేవాబత్తుల నాగదేవి తెలిపారు.ఆమె తాను సేకరించిన విరాళములు మొత్తం రూ.2,00,000)- రెండు లక్ష రూపాయలు పోలవరం మండల పరిషత్ అధ్యక్షులు సుంకర వెంకటరెడ్డి చేతుల మీదుగా ఆలయాకమిటీ వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయకమిటి సభ్యులు సూరవరపు వీరన్న,బొడ్డు రాంబాబు,గుల్లిపల్లి శివ, దేవాబత్తుల నాగరాజు,దేవాబతుల రాంబాబు,పట్నాల. నారాయణరావు,సూరవరపు తాతయ్య అప్పారావు,సూరిబాబు,సురేష్ కిరణ్, రంగా,అయ్యప్ప,భజన బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం మండలంలో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగలకు నలుగురు ఎంపిక.









**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 4** పోలవరం మండలం నుండి నలుగురు యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మండలంలో స్థానిక యువకులు నంద్యాల సూర్య తేజ 145 మార్కులతో, బల్లం చిన్ని మణి కృష్ణ కాంత్ రాజు 130 మార్కులు తో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగానికి, పట్టిసీమకు చెందిన పూడి మహేష్ 122 మార్కులతో, బోడ సింగ్ సుబ్రమణ్యం 122 మార్కులతో ఏపీఎస్పీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలలో విజయం సాధించారు. శుక్రవారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో మండలం నుండి ఈ నలుగురు ఉద్యోగాలు సాధించారు. అకుంఠిత దీక్షతో ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన ఈ నలుగురు యువకులను పలువురు అభినందించారు.

## రాయలసీమ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులన్ని వెంటనే పూర్తి చేయాలి నది జలాలను పరిష్కరించాలి


**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 04 కర్నూలులో** రాయలసీమ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు అన్ని సత్వరమే పూర్తి చేయాలని నదీ జలాల సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రాధాన్యత క్రమంలో ప్రాజెక్టులు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆలోచన పరుల వేదిక ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి వెలుగొండ పోతిరెడ్డిపాడు గోరుకొల్లు అలగనూరు ముచ్చుమర్రి హంద్రీనీవా సుంకేసుల ప్రాజెక్టుల పరిశీలించుకుంటూ ఈ బృందం 6 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు కర్నూలు చేరుకుంటుందని ఈ సందర్భంగా కర్నూల్ లోని ఎస్ టి యు. భవనంలో రైతు సంఘం ఆధ్వర్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె జగన్నాథం జిల్లా కార్యదర్శి పప్పండ గౌడ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సదస్సుకు ప్రాజెక్టుల విశ్లేషకులు టి లక్ష్మినారాయణ గారు రిటైర్డ్ ఐపీఎస్ అధికారి వెంకటేశ్వర్ రావు గారు రైతు సంఘం నాయకులు అక్కినేని భవాని ప్రసాద్ గార ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య గారు హాజరవుతున్నారని తెలిపారు ఈ సదస్సులో రాయలసీమలో నీటి లభ్యత ప్రాజెక్టు యొక్క ఆవశ్యకత గురించి చర్చిస్తారు రాయలసీమలో శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టాలని త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తారు రాయలసీమ రావాల్సిన న్యాయమైన నీటి వాటా రాబట్టుకునేందుకు భవిష్యత్తు పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తారు అంతేగాక నిత్యము కరువు గురయ్యే రాయలసీమ జిల్లాలను పాలకులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని గతంలో కూడా నిర్లక్ష్యం చేశారని ప్రస్తుత కాలంలో కూడా రాయలసీమలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురవుతున్నావని ఈ సదస్సులో చర్చిస్తారు కావున ఈ సదస్సుకు చాలా ప్రాముఖ్యత ఉన్నది కావున 6 వ తేదీ జరిగే ఈ రైతుల సదస్సును అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు ఒక ప్రకటనలు తెలియజేశారు

## నూతన వైద్యాధికారిగా డాక్టర్ చిరంజీవి రెడ్డి

**సిద్ధవటం ఆగస్టు4( ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన సిద్ధవట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిగా డాక్టర్ చిరంజీవి రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా డాక్టర్ చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తానని తెలిపారు రాత్రి వేళల్లో హాస్పిటల్కు వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందిస్తామన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఎక్కడ

**వైసిపి నాయకుడు సింగం కృష్ణారెడ్డి**



**సిద్ధవటం ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్)** నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఇంతవరకు వారి అకౌంట్లో డబ్బులు జమ చేయలేదని యువతకు 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని మహిళలకు తమ అకౌంట్లో సంవత్సరానికి 18000 ఇస్తామని చెప్పి వారి ఖాతాలో ఇంతవరకు జమ చేయలేదని రైతులకుకేంద్ర ప్రభుత్వం నుండి ?2000 వరకు జమ చేశారని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వారి అకౌంట్లో ఇంతవరకు 5000 రూపాయలు జమ చేయలేదని ఆయన విమర్శించారు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారం మోపేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం సాగిస్తుందని సిద్ధవటం వైఎస్ఆర్సిపి నాయకుడు సింగం కృష్ణారెడ్డి పేర్కొన్నారు సిద్ధవటం మండలం లోఆయన స సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రజలపై భారాలు మోపడానికే స్మార్ట్ మీటర్లను తెస్తున్నారని భారతదేశ సహజ వనరులను దేశ ప్రజల రాజ్యాంగ బద్ధహక్కులను చట్టాలను కార్పొరేటర్లకు తాకట్టు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని విద్యుత్ సంస్థలను ఆదాని కంపెనీకి దార దత్తం చేస్తూ ఆదానికి చెందిన స్మార్ట్ మీటర్లను అమర్చి దోపిడీకి పాల్పడుతుందని వారు విమర్శించారు

## కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి




కాకినాడ పిండాల చెరువు వద్ద ఉన్న శ్రీకన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కాకినాడ ఉన్నత పాఠశాల సోషల్ అసిస్టెంట్ తురగా శ్రీనివాసు మాస్టారు పదవి విరమణ కార్యక్రమం కి హాజరైన జగ్గంపేట జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాస్టారు సేవలకు గాను రమేష్ పూలమాలలతో శాలువాతో సత్కరించి ఫోటో ప్రేమ్ ని అందచేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, సత్తి సోమరాజు, కాయల మణికంఠ, పాలెం బాబీ, వంశి, పద్మరాజు ఇతరులు పాల్గొన్నారు

# మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యం:

## డాక్టర్ వెంగమ్మ

**ఆగస్ట్ 4 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్వామి వివేకానంద 39ఏళ్లు జీవించినా, కొన్ని తరాలకు సరిపడా స్ఫూర్తిని ఇచ్చారని కర్నాటక అకాడెమీ ఆఫ్ ?హయ్యర్ ఎడ్యుకేషన్ ఎస్వీయూ వైస్ చాన్స్ లర్, స్విమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ బి. వెంగమ్మ తెలిపారు. రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవంలో రెండవ రోజు మహిళలు యువజన సమ్మేళనంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు విద్య కల్పించడమే వివేకానందుడి లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని పిలుపు నిచ్చారు. లక్ష్యాలను సాధించడానికి ఆత్మవిశ్వాసం ముఖ్యమని అన్నారు. దీనికి పుస్తకాలు ఉండవని, కానీ మనలోనే ఆత్మవిశ్వాసం కలుగజేసుకోవాలని తెలిపారు.నేటి మహిళల జీవన విధానం సమతుల్యంగా సాగాలంటే ఆత్మ విశ్వాసం అవసరమని అన్నారు. మీలో ఆత్మనిర్భరం కలిగి ఉంటేనే ఆత్మ విశ్వాసం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మనస్సును పాజిటివ్ ఆలోచనలకు అలవాటు చేయాలని తెలిపారు. మనకు తగిన లక్ష్యాలను ఎంపిక చేసుకుని సాధించాలని, అలవు కాని లక్ష్యాలను ఎంపిక చేసుకోవద్దని అన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం చెప్పినట్టు వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ఎస్వీ వేదిక్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ రాణి సదా శివ మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి విజయం వెనుక ఒక మహిళ ఉంటుందని అన్నారు. ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తిలు మహిళలు కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్ వెంగమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఇంకా వేదకాలం వెలుగులో స్త్రీల ఆత్మ విశ్వాసాన్ని ఎలా పెంపొందించు కోవాలి అనే అంశంపై ప్రసంగించారు. ఇంకా నెల్లూరు రామకృష్ణ మిషన్ కార్యదర్శి హృదానందజీ



మహరాజ్, రుయా హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. నిర్మల, రామకృష్ణ మిషన్ విజయవాడ సహాయ కార్యదర్శి శితికంఠానందజీ మహరాజ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమానకి రామకృష్ణ మిషన్ తిరుపతి కార్యదర్శి సుకృతానందజీ మహరాజ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఈ పంట నమోదుపై గ్రామ రెవెన్యూ అధికారులు మరియు రైతు సేవా కేంద్రం సిబ్బందికి అవగాహన కార్యక్రమం...

వ్యవసాయ అధికారి కే. రాంబాబు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ ఆగష్టు** 4ంపోలవరం మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు , గ్రామస్థాయి రైతు సేవా కేంద్రం సిబ్బందికి ఖరీఫ్ 2025 సీజనకు కు సంబంధించి ఈ పంట నమోదుపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ అధికారి కే. రాంబాబు, మాట్లాడుతూ... ఈ పంట నమోదు జియో కో ఆర్డినెట్స్ ద్వారా సాటిలైట్ బేస్డ్ ఆధారంగా నమోదు చేయడం జరుగుతుంది. గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ కూడా సర్వే నెంబర్ ఆధారంగా పంట నమోదు వివరాలు పూర్తి చేయవలెను. పంట పేరు, పంట రకము, విత్తిన తేదీ, నీటిపారుదల వనరులు వివరములు కచ్చితంగా నమోదు చేయవలెను.పోలవరం మండలంలోని తొమ్మిది రైతు సేవా కేంద్రాల కస్టర్లకు 15,513 సర్వే నెంబర్లు పంట నమోదు వివరాలను సిబ్బంది పూర్తి చేయాలని రోజువారి టార్గెట్ నిర్ణయించడం జరిగినది.పంట సాగు చేయని రైతులు వారి యొక్క వివరాలను నో క్రాప్ నమోదు చేయవలెను.సాగు చేస్తున్న సాగుదారులు రైతులు యొక్క వివరాలను కూడా ఈ పంట వెబ్ ల్యాండ్ వారి యొక్క వివరాలను నమోదు చేయడం జరుగుతుంది. తదనంతరం గ్రామ వ్యవసాయ సహాయకుడు మరియు గ్రామ రెవెన్యూ అధికారి క్షుణ్ణంగా పరిశీలించి వారి యొక్క వివరాలను అతంటికేషన్ వేయడం జరుగుతుంది.ప్రతి ఒక్క ప్లాట్ ను సర్వే చేసి 20 మీటర్లు జియో ఫెన్సింగ్ తో వారి యొక్క క్షేత్రం ఫోటోను నమోదు చేయవలెను.ఐదు సంవత్సరాలకు పైగా సాగు చేయని భూములను కల్చరబుల్ వేస్ట్ ల్యాండ్, ఒకటి నుంచి ఐదు సంవత్సరాల మధ్యలో సాగు చేయని భూములను అదర్ ధాన్ కరెంట్ ఫాలో ల్యాండ్స్ మరియు ఒక సంవత్సరం సాగు చేయండి భూములను కరెంట్ ఫాలోస్ ల్యాండ్స్ కింద నమోదు చేయవలెను. గ్రామ స్థాయి సిబ్బంది నమోదు చేసిన వారి యొక్క వివరాలను మనలో వ్యవసాయ అధికారి ద్వారా పరిశీలన చేయడం జరుగుతుంది.ప్రభుత్వ మరి వ్యవసాయ కాని భూములను తాసిల్దార్ ద్వారా లాగిన్ లో సరి చేయడం జరుగుతుంది. క్షేత్రస్థాయి సిబ్బంది అధికారులు అందరూ కూడా అనివార్యంగా పాటించవలసిన విషయాలు 100% పంటల నమోదు తప్పనిసరి పంట ఉన్న లేకపోయినా, రైతు సాగు చేసిన పంట రకం మాత్రమే నమోదు చేయాలి. పై విషయాలు అన్నీ కూడా సిబ్బంది తప్పనిసరిగా పాటిస్తూ ఈ



పంట నమోదు పూర్తి చేయవలెనని మండల వ్యవసాయ అధికారి కే. రాంబాబు, తహసిల్దార్ బి. సాయి రాజు, ఏఎస్ఓ నవత, ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ అధికారులకు, రైతు సేవ కేంద్రం సిబ్బంది అందరికీ కూడా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో ఈ పంట నమోదు చేయవలసిందిగా సిబ్బంది అందరికీ తెలియజేయడం జరిగిందని అన్నారు.

# రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఇచ్చిన ఉత్తర్వులు తక్షణమే ఉపసంహరించుకోవాలి.

పాఠశాలలో ఉన్న సమస్యలను బయటకు రానివ్వకుండా చేసే ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలి.
విద్యాశాఖ ఇచ్చిన ఈ ఉత్తర్వులు ద్వారా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు విద్యను వ్యాపారం చేస్తాయి.









**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 04** కర్నూలు జిల్లా కమిటీ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు పాఠశాలలోనికి మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా, ఎవరిని అనుమతించరాదని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ఇచ్చిన ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉందని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాయి ఉదయ్, రంగప్ప మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ఉత్తర్వులు విద్యార్థుల స్వేచ్ఛను హరించేల ఉందని అన్నారు. ఈ ఉత్తర్వులు వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు బయటకి రాకుండా విద్యార్థులనోరు నొక్కేప ప్రయత్నంలో భాగంగా ఈ ఉత్తర్వులు ఇచ్చారని. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థి సంఘాలతో చర్చలు జరిపే వారని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో ఎటువంటి రాజకీయాలకు తావివ్వమని చెప్పి వారి రాజకీయ లబ్ధి కోసం పాఠశాలల్లోనే పేరెంట్స్ టీచర్ మీటింగ్ పేరుతో స్థానిక ఎమ్మెల్యేలు వారి అనుచరులు పాఠశాలల్లోకి పంపి రాజకీయ ప్రచారం చేశారని అన్నారు. వారు వెళ్ళిన పాఠశాలల సమస్యలు చెప్పినవారిని బెదిరించిన సంఘటనలు కూడా జరిగాయన్నారు. ఇంతజరిగిన విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఒకవేళ రాష్ట్రంలో ఈ ఉత్తర్వులు అమలు జరిగితే ప్రైవేట్, కార్పోరేటు పాఠశాలల విద్యా వ్యాపారం అవుతుంది. ఈ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జరిగే అరాచకాలను వ్యాపారన్నీ, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా వారి దోపిడీని పెంచుకునేందుకు దోహద పడుతుందన్నారు. గతంలో విద్యార్థి సంఘాలుగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో జరిగే దోపిడిని అడ్డుకొని, ప్రభుత్వం దృష్టికి తెచ్చే పరిస్థితి ఉండేది కానీ ఈ ఉత్తర్వుల ద్వారా ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరిస్తున్నందున ఈ ఉత్తర్వులను దగ్ధం చేస్తున్నామని తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కర్నూల్ నగర అధ్యక్షులు అబుబకర్, పి ఎస్ ఎన్ జిల్లా కన్వీనర్ అమర్, నగర ఉపాధ్యక్షులు అంజి, పృధ్వి, నగర సహాయ కార్యదర్శి యోగి, దీక్షిత్, మురళి, హరి పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్న యాప్ లను తొలగించాలి

ప్రభుత్వ యాప్ లను సపోర్టు చేయని సెల్ ఫోన్ లను సిడిపిఓ కి అందించిన అంగన్వాడి కార్యకర్తలు

**బద్వేల్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్ లను రూపొందించి అంగన్వాడీ కార్యకర్తలను తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్న యాప్ లను ఉపసంహరించుకోవాలని, అంగన్వాడీలకు కేటాయించిన మొబైల్ ఫోన్లు సక్రమంగా పనిచేయక, సెంటర్ వివరాలను నమోదు చేయడంలో మొరాయిస్తున్న మొబైల్ ఫోన్లను యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేలు ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిశు అభివృద్ధి అధికారిని (సి డి పి ఓ) వారి కార్యాలయంలో సిడిపిఓ శ్రీదేవి మేడం గారికి మొబైల్ ఫోన్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై గంటకో యాప్ ను రూపొందించి అంగన్వాడి కార్యకర్తలను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని, పాలకులు, అధికారుల ఒత్తిడితో కార్యకర్తలు అనారోగ్యంతో పాటు గుండె జబ్బుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులకు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమన్వయం చేయటం పరిపాటి కానీ ప్రతి విషయానికి యాప్ ల ద్వారా అప్లోడ్ చేయాలని వేధించడం సరికాదన్నారు. కొన్ని ప్రాంతాల్లో సరైన సిగ్నల్స్ లేక అంగన్వాడీ కార్యకర్తలు అవస్థలు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలని, స్థానికంగా అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించలేని గుడ్డి ప్రభుత్వాలు అధిక ధరల బారాలు మోపి వారిని మరింత అప్పుల ఊబిలోకి దించుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల విధానాలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే ప్రభుత్వం మాత్రం అరకొర మెనూ చార్జీలు అమలు చేస్తూ



వాటిని సైతం నెలల తరబడి చెల్లించకపోవడంతో నెలకు సుమారు మూడువేల రూపాయల పైబడి అంగన్వాడీ కార్యకర్తలు అప్పులు చేసి మరి చిన్నారులకు, లబ్ధిదారులకు భోజన వసతి కల్పించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. స్కీమ్ వర్కర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తలను దగా చేస్తుందని, ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని, వేధింపులకు చిరునామాగా మారిన యాప్ లను రద్దుచేసి, ఒక యాప్ ద్వారా మాత్రమే విధులు నిర్వహించేలా కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను ఆన్లైన్ చేయడంలో మురాయిస్తున్న మొబైల్ ఫోన్ల స్థానంలో నూతన అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ఫోన్లను అందించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలతో పాటు లబ్ధిదారుల మద్దతుతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ కె. నాగేంద్రబాబు, కో కన్వీనర్ పి.సి.కొండయ్య, యూనియన్ ప్రాజెక్టు గౌరవాధ్యక్షురాలు కె. సుభాషిని, ప్రాజెక్టు నాయకురాలు జయప్రద, లక్ష్మీనరసమ్మ,కె.వి సుభాషిణి, సుజాత, అమ్మణ్ణి, నాగకుమారి సుధా శోభ, రాధమ్మ, సుభద్ర సత్యవతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ యాప్ రద్దుచేసి ఫైవ్ జి సిమ్ముల ఇవ్వాలి

:- అంగన్వాడీలు డిమాండ్







పత్తికొండ అంగన్వాడి టీచర్లకు ఫోర్ జి సిమ్ములను రద్దుచేసి ఫైవ్ జి సిమ్ములు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ల అధ్యక్షురాలు చిట్టెమ్మ, కార్యదర్శి పద్మజ, ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని స్థానిక కుమ్మరి వీధిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి భవనం నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు ఎం రవిచంద్ర అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు గిరి గట్ల చిట్టెమ్మ, కార్యదర్శి పద్మజ, సిఐటియు మండల కార్యదర్శి డి. గోపాల్ మద్దికేర మండలం కార్యదర్శి రాముడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 4% సిమ్ములు వెనక్కు తీసుకుని ఫైవ్ జి సిమ్ములు ఇవ్వాలని పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీ జీతాలు 26000 ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న టి ఏ డి ఏ లు ఇవ్వాలని ఎఫ్ ఆర్ ఎఫ్ ను రద్దు చేయాలని ప్రభుత్వ పథకాలను అంగన్వాడీ టీచర్లకు వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సిఐటియు ఉపాధ్యక్షురాలు కుమారి, పత్తికొండ మండల అధ్యక్షురాలు లక్ష్మి, ఆశీర్వాదమ్మ, కృపమ్మ, మునెమ్మ, కస్తూరిబాయి, తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా కూలిన మల్లంపేట అంగనవాడి రేకులు షెడ్. తప్పిన పెను ప్రమాదం.



**అనంతగిరి మండలం. ఆగస్టు 4. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మారుమూల గ్రామాలలో ఉన్నఅంగన్వాడి కేంద్రాలకు పూర్తిస్థాయి భవనాలు లేకపోవడం వల్ల అంగన్వాడిసిబ్బందితోపాటు చిన్నారులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పక్కా భవనాలు మంజూరు కాకపోవడంతో గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలనిర్వహణరేకుల షెడ్డు. పూరి పాకలలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండలం పినకోట గ్రామపంచాయతీ పరిధి మల్లంపేట గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రానికి పూర్తి స్థాయి భవన సౌకర్యం లేక కొన్ని సంవత్సరాలుగా కేంద్రాన్ని ఒక రేకుల షెడ్డులో నిర్వహణ కార్యక్రమాలు జరుపుతున్నారు. అయితే నిర్వహణ జరుగుతున్న రేకుల షెడ్డు ఆకస్మత్తుగా సోమవారం ఉదయం 8.గంటలకు కూలిపోయిందని గ్రామస్తులు రాజు.తదితరులు ప్రజా జ్యోతి దినపత్రికకు సమాచారం అందించారు. ఉదయం సమయం కావడంతో పెను ప్రమాదం తప్పిందని 9.గంటల ప్రాంతంలో రేకుల షెడ్డుకూలే ప్రమాదం సంభవించి ఉంటే చిన్నారుల ప్రాణాలు గాలిలో కలిసిపోయి ఉండేవని గ్రామస్తులు.తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి పూర్తిస్థాయి భవన నిర్మాణం చేపట్టాలని వారు కోరారు.

# డా.బాలచందర్ ఖాతాలో మరో సాహితీ విజ్ఞాన జ్ఞాపిక

**మానవతా సేవలు, విశిష్టతలు చాటి చెప్పడంలో బాలచందర్ కృషి విశేషం**
**కవిగా జాతీయ, అంతర్జాతీయ అందుకున్న డాక్టర్ బాలచందర్**
**ఘనసత్కారాలతోపాటు పలువురు అభినందనలు**






**ప్రజా జ్యోతి( జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , ఆగస్టు -4 :** నల్లజర్ల స్టార్ గ్రాండ్ పరిణయ వేదిక ఆడిటోరియంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా మానవత కార్యవర్గ సమావేశం వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి సారధ్యంలో నిర్వహించబడింది ఈ సమావేశంలో ప్రముఖ కవి మానవత పూర్వ అధ్యక్షులు ఆస్కా చైర్మన్ డాక్టర్ బాలచందర్ ను సాహితీ విజ్ఞాన జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు మానవతా సేవలను కవితలు గేయాలు రచించి వివిధ వేదికలపై ఆలపించి మానవతా విశిష్టతను చాటి చెప్పడమే కాక అడ్వైజరీ బోర్డు మెంబర్ గా మానవతా పూర్వ అధ్యక్షులుగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నందుకు గాను కవిగా పలు ప్రపంచ రికార్డులు సాధించి అంతర్జాతీయ అవార్డులు రివార్డులు బిరుదులు పొందినందుకుగాను వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి జిల్లా కన్వీనర్ గంగాధరరావు కో ఆర్డినేటర్ ఆలపాటి నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు కండెపు వెంకట సూర్యనారాయణ మరియు కార్యవర్గం బాలచందర్ ను ప్రశంసిస్తూ సాహితీ విజ్ఞాన జ్ఞాపికతో సత్కరించినట్లు ఆయన విలేఖరులకు తెలిపారు ఈ సందర్భంగా యస్ వి కె పి కళాశాలల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ రామచంద్రరాజు పెనుగొండ మండల మానవత కార్యవర్గం బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.

# జగ్గంపేట నియోజవర్గ అభివృద్ధి కమిటీలో భూపాలపట్నం ప్రసాద్ కు స్థానం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ గా జ్యోతుల నవీన్ కుమార్ ని,13 మంది సభ్యులని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఇటీవల ప్రకటించారు.ఆ కమిటీలో కిర్లంపూడి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన నియోజవర్గ టిడిపి నాయకులు భూపాలపట్నం ప్రసాద్ ని నియోజవర్గ అభివృద్ధి కమిటీలో సభ్యుడిగా స్థానం కల్పించామని ఇర్రిపాకలో ఎమ్మెల్యే



జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ప్రకటించారు.ఈ సందర్భంగా భూపాలపట్నం ప్రసాద్ ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,జిల్లా టిడిపి అధ్యక్షులు,నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ సహకారంతో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిచే విధంగా ముందుకు నడిపిస్తామని అన్నారు.

# కర్నూలు జిల్లాలోని దళితులకు కేటాయించిన అసైన్మెంట్ భూములకు రెవెన్యూ అధికారులు రక్షణ కల్పించి బాధితులకు న్యాయం చేయాలి

**కలెక్టర్ రంజిత్ భాష గారికి విన్నతి పత్రం**

**ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ**

**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 04** కర్నూలు జిల్లాలోని భూమి లేని నిరుపేదలకు షెడ్యూల్ కులాల వారికి ప్రభుత్వాలు అసైన్మెంట్ కమిటీ ద్వారా భూములు కేటాయించి డి పట్టాలు పట్టాదారు పాసు బుక్కులు మంజూరు చేసి ఉన్నారు దళితులకు కేటాయించిన భూములుకు రెవెన్యూ అధికారులు రక్షణ కల్పించాల్సిన అధికారులు బాధిత డి పట్టాదారులకు తెలియకుండా నోటీసు ఇవ్వకుండా ఉన్నత కులాల వారికి రాజకీయ పలుకుబడి ఉన్నవారికి రెవెన్యూ వెబ్ లాండ్ నందు అక్రమంగా అడంగల్ వన్ బి నమోదు చేసి బాధితులకు మోసం చేస్తూ నేరపూరితమైన కుట్రకు పాల్పడుతున్నారు క్రిష్ణగిరి మండలం అమకతాడు పంచాయతీ మజారా గ్రామం మాదాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 759/ఏ1 విస్తీర్ణం 43 ఎకరముల 23 సెంట్లు భూమి మాదిగ కులానికి చెందిన వారికి 14 కుటుంబాలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా చట్టం చేసి భూమి కేటాయించారు ఈ భూమి బాధితులకు సర్వే చేసి హద్దులు చూపించకుండా రాజకీయ పలుకుబడి ఉన్న ఉన్నత కులాల వారికి రెవెన్యూ అధికారులు ఉద్దేశపూర్వకంగా ఆన్లైన్ నందు అక్రమంగా అడంగల్ వన్ బి నమోదు చేసి బాధిత కుటుంబాలకు మోసం చేశారు ఈ విషయంపై 9 నెలలుగా కర్నూలు జిల్లా కలెక్టర్ గారికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధిత కుటుంబాలకు న్యాయం చేయండి అక్రమంగా నమోదు చేసిన అడంగల్ వన్ బి రద్దు చేయండి అని అర్జీ ఇవ్వడమైనది స్పందించిన కలెక్టర్ గారు పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ గారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దళితులకు కేటాయించిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించి అక్రమంగా నమోదు చేసిన అడంగల్ 1బి రద్దు చేయాలని తెలిపారు ఆర్డిఓ భరత్ నాయక్ గారు అక్రమంగా నమోదు చేసిన అడంగల్ వన్ బి క్యాన్సిలేషన్ కు రిపోర్టు పంపామని తెలిపారు జిల్లాలోని రెవెన్యూ అధికారులు



దళితులకు కేటాయించిన అసైన్మెంట్ భూములకు రక్షణ కల్పించి బాధిత డి పట్టా కుటుంబాలకు అండగా ఉండాలి ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ సోమవారం పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ గారికి డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించడమైనదిఈ. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు గిడ్డయ్య మాదిగ. వెల్దుర్తి మండలం అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ వెల్దుర్తి మండలం కార్యదర్శి రమణ మాదిగ లక్ష్మన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు

# పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలోని వల్లెరవారిపల్లి వార్డు సచివాలయంను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య టాస్క్ ఫోర్స్ బృందం

**బద్వేల్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ ఆరోగ్య కేంద్రం కోట వీధి పరిధిలోని వల్లెరవారిపల్లె వార్డు సచివాలయంను సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సందర్శించారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్య సేవలు పట్టణ స్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ ఏ.రమేష్ రెడ్డి పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రికార్డ్స్ రిపోర్ట్స్ ఆధారంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు కౌమారదశ బాలికల రక్తహీనత డేటా తీసుకొని సంబంధిత వారి వద్దకు వెళ్లి వారికి హిమోగ్లోబిన్ టెస్ట్ నిర్వహించి డేటా చెక్ చేయడమైనది, రికార్డులు రిపోర్టులు ఆన్లైన్లో హెచ్ ఎం ఎస్, ఆర్ సి హెచ్ రిపోర్ట్స్ వివరాలను చెక్ చేయడము జరిగిందని తెలిపారు, అనంతరము స్టాఫ్ మీటింగు జరిపి మాతా శిశు సంరక్షణలో భాగంగా రిప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్ ఆన్లైన్ మరియు ప్రతి గర్భిణీ స్త్రీ కి బాలింతలకు కౌమర్దశ బాలికలకు రక్తహీనత లేకుండా ఐరన్ మాత్రలు ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ నారాయణ హెచ్ఎంఎస్ డేటా పర్యవేక్షకులు రాజశేఖర్ డిస్ట్రిక్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ శాంతికల పాల్గొని రిపోర్ట్స్ అండ్ రికార్డ్స్ అంతర్జాల నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మల్లేష్ డాక్టర్ జై వినయ్



కుమార్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ సౌమ్య డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రమతి హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులు, సాగు భూమి కోసం భూ పోరాటాలకు సిద్ధం కండి








**:-మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎర్రగుడి ఈశ్వరెడ్డి వర్ధంతి సదస్సులో సిపిఎం పిలుపు**

**ప్రజా జ్యోతి పత్తికొండ** సాగునీటి ప్రాజెక్టుల కోసం భూ పోరాటాలకు సిద్ధం కావాలని సోమవారం పట్టణంలోని కుమ్మరి వీధిలో సిపిఎం పార్టీ కార్యాలయం ముందు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి వర్ధంతి సదస్సులో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు పత్తికొండ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన వహించగా ఈ సదస్సుకు నియోజకవర్గంలోని సిపిఎం పార్టీ సానుభూతిపరులు నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశ మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గాన్ని సిపిఎం పార్టీ పరిపాలించిందని 1967 నుండి 72 దాకా ఎర్రగుడి ఈశ్వర్ రెడ్డి పత్తికొండ నియోజకవర్గం పరిపాలించడంతో పాటు విద్యుత్ మరియు మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు గిరిజన గ్రామాలకు భూ పంపిణీ చేయడంతో పాటు సాగు తాగునీటి పై ఉద్యమం ఉధృతం చేసి ప్రాజెక్టులు నిర్మించడంతోపాటు రైతాంగ పక్షపాతిగా రైతులకు అండగా నిలబడి పత్తికొండ ప్రాంతంలో మరిచిపోని మహనీయునుగా నిలిచారని అన్నారు. పత్తికొండ ప్రాంతం నుండే ప్రతిపక్ష పార్టీ అధికార పక్ష పార్టీలు అధికార దుర్వినియోగం చేస్తూ వారి సొంత నియోజకవర్గం నీటిని తరలిస్తున్నారని పత్తికొండ నియోజకవర్గం హంద్రీనీవా పారుతున్న కనీసం రైతులకు వాడుకునే పరిస్థితి లేక కేవలం ఆరుగాల పంటకే రైతులు అవుతున్నారని దీన్ని పత్తికొండ నియోజకవర్గంలో ఉన్న రైతంగం గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు రామచంద్రయ్య, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆనంద్, వీర శేఖర్, వైయస్సార్ పార్టీ మండల నాయకులు కారం నాగరాజు, బంజారా సంఘం జిల్లా నాయకులు సోమల నాయక్, ముస్లిం మైనార్టీ నాయకులు హ్యాపీ హెూం ఇబ్రహీం, సిపిఎం మండల నాయకులు రంగారెడ్డి, దస్తగిరి, సురేంద్ర, సిఐటియు నాయకులు గోపాల్, ఎం రవిచంద్ర, తుగ్గలి మద్దికేర పార్టీ నాయకులు నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు సమస్యలు పరిష్కరించాలి.

**జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు.**

**పోదూరు, ఆగష్టు 4,ప్రజాజ్యోతి న్యూస్. (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వాలకు ప్రజలకు వారిదిలా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపిడబ్ల్యూజేఎఫ్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు గుండా రామకృష్ణ డిమాండ్ చేశారు. జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకుని సోమవారం భీమవరం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామన్న ప్రభుత్వ హామీలు నీటిపై రాతలుగా మిగిలిపోయాయన్నారు. తక్షణమే అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జర్నలిస్టుల యూనియన్లను అక్రిడేషన్ కమిటీలోకి తీసుకొని ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా అకాడమీని బలోపేతం చేయాలని కోరారు. జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించాలని, జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో



అంతపురం నాని, ఉండ్రు నరేష్, మోహన్ రావు, గొట్టేటి శ్రీనివాసరావు, నెల్సన్ ,సీమకుర్తి బాలాజీ, మల్లుల జై కృష్ణ, దొంగ సత్తిబాబు ,అంజిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# మాజీ జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రాయచోటి మీడియా సభ్యులు రాయచోటి చెందిన మాజీ జర్నలిస్ట్ సుబాష్ చంద్ర బోస్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. సోమవారం ఆయన ఇంటి వద్దకు వెళ్లి ఆయన భార్య వెంకటసుబ్బమ్మకు రూ.13 వేలు నగదు ను అందించారు. సుబాష్ చంద్ర బోస్ గతంలో ఆంధ్ర భూమి, సూర్య రిరోర్టర్ గా పని చేసి తరువాత ప్రైవేట్ అగ్రికల్చర్ సేల్స్ మేనేజర్ గా పని చేసేవాడు. విధి నిర్వహణలో భాగంగా మే నెల 16వ తేది కేశాపురం వద్ద కారు ఢీకొన్న ప్రమాద సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. నడుములు, కాళ్లు పూర్తిగా విరిగిపోవడంతో రాయచోటి, తిరుపతి ఆస్పత్రులలో చికిత్స చేయించిన ఆరోగ్యం పరిస్థితి కుదుట పడలేదు. దీంతో వేలూరుకు వెళ్లి ఆపరేషన్ చేయించారు. ఇప్పటికే ప్రవేటు ఆస్పత్రి చికిత్స కోసం రూ.15 లక్షలు ఖర్చు చేశారు. అయినా ఇప్పటికీ నయం కాలేదు. మంచానికే పరిమితం అయ్యాడు. ఈ పరిస్థితిలో ఆ కుటుంబం పూర్తిగా చిన్నాభిన్నం కావడంతో ఆర్థికంగా చితికి పోయింది. ఈ విషయం తెలుసుకున్న సహచర జర్నలిస్టుల మిత్రులు ఆయనకు ఈ ఆర్థిక సాయం అందించారు ఆయనను కలసిన వారిలో ప్రజాశక్తి రాయచోటి బసయ్య, ఆంధ్రజ్యోతి పివి. నాగయ్య, సాక్షి రాజమోహన్ సూర్య రషీద్, తాతయ్య, ఆది నారాయణ99 వెంకట్రామరాజు రెడ్డయ్య, బాలకృష్ణారెడ్డి, రెడ్డి, రమేష్ బాబు బీటెక్ శివ, రామ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎవరైనా దాతలు సుభాష్ చంద్రబోస్



కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని వారు కోరుతున్నారు. ఫోన్ పే నెంబర్ :9618218655.. బోస్.

# కిర్లంపూడి మండల టీడీపీ అధ్యక్షుడిగా వీరంరెడ్డి కాశీబాబుని ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కిర్లంపూడి, మండలంలో తెలుగుదేశం పార్టీని అహర్నిశలు కష్టపడి బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు అన్నారు .జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సుదీర్ఘ సమావేశంలో పార్టీ సంస్థాగత ఎన్నికలు కూడా నిర్వహించారు. జగ్గంపేట నియోజకవర్గంలోని కిర్లంపూడి మండల పార్టీ అధ్యక్షుడిగా భూపాలపట్నం గ్రామానికి చెందిన వీరంరెడ్డి రామలింగేశ్వరరావు (కాశీ బాబు)ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ కు, నియోజకవర్గంలోని టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ,పార్టీ కోసం అహర్నిశలు పని చేసి పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు .వీరంరెడ్డి కాశీబాబుని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, భూపాలపట్నం ప్రసాద్ తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల ఉపాధ్యక్షుడిగా ఆళ్ల శ్రీమన్నారాయణ, మండల ప్రధాన కార్యదర్శిగా గొడే దొరబాబు, మండల కార్యనిర్వాహక కార్యదర్శులుగాగా జంపన రవివర్మ, పెనగంటి బాబ్జి కాకిలేటి వెంకట రాజు, మండల కార్యదర్శిగా మోరా సత్తిబాబు ,సేనాపతి గంగబాబు, నీలం వీరబాబు, మండల కోశాధికారిగా పిరాట్ల కృష్ణమూర్తిని నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన మండల పార్టీ నూతన కమిటీని పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## తాడివలస లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**పొందూరు ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తాడివలస గ్రామంలో స్థానిక సర్పంచ్ తమ్మినైన మణెమ్మ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా రాగోలు లో ఉన్న జెమ్స్ హాస్పిటల్ వారి సౌజన్యం తో గ్రామంలోని ప్రజా కళావేదిక వద్ద ఉచిత వైద్య శిబిరం ను ఏర్పాటు చేశారు.ఈ మేరకు గ్రామంలోని ప్రజలు వివిధ రకాల ఇబ్బందులతో ప్రధానంగా గుండె,కళ్ళు,జ్వరాలు వారి వారి సమస్యలను 67 మంది ఈ శిబిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ ప్రమీల రోగులను పరిశీలైంచి , వారికున్న సమస్యలపై అవగాహన కల్పించి అవసరం అయిన మందులు ఉచితంగా అందించారు మొత్తం 67 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా అందులో 18 మందిని జెమ్స్ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. .ఈ కార్యక్రమంలో డాక్టర్ తో పాటు స్టాఫ్ నర్స్ ఎ.అనురాధ,ప్రొఫెసర్ ఐ. చంద్రశేఖర్, గ్రామ సచివాలయం ఎ.యన్.ఎం లావణ్య,అశాస కార్యకర్తలు పాల్గొన్నారు...

## తోలాపి గ్రామంలో ఉచిత మెగా వైద్య శిభిరం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం తోలాపి గ్రామంలో కింతలి పి. హెచ్.సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామస్తులు వినియోగించుకుని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ శంకర్ రోగులను పరిశీలించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. బీపీ ,షుగర్ , వైరల్ ఫీవర్ వంటి రోగాలకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ శివ శంకర్ గ్రామస్తులకు పలు సూచనలు అందజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలే నేపద్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ఈ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలని , పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధులు దరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం. ఎం లు జి సుజాత , ఆశా వర్కర్లు ,అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## కాకినాడ జిల్లాలో మెట్ట ప్రాంతంలో కానిస్టేబుల్ పరీక్షల్లో మంచి ప్రతిభ పాటవాలు కనబరిచి ఒక యువకుడు కానిస్టేబుల్ గా ఎంపిక అయ్యాడు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** ఒమ్మంగి గ్రామానికి చెందిన సుంకర గంగర్జున బీటెక్ పట్టభద్రుడు ఇంజనీరింగ్ విద్య అభ్యసిస్తున్న తరుణంలోనే యూనిఫామ్ ఉద్యోగ సంపాదించాలని కలలు కనేవాడు తన కలలో సకారం కోసం 2016 నుంచి పోలీసు ఉద్యోగం సాధించాలని శిక్షణ పొందాడు అయితే తొలి ప్రయత్నం విఫలమైన ఒక ప్రైవేటు ఉద్యోగం చేస్తూ పోలీస్ ఉద్యోగం సాధించాలని పట్టుదలతో శ్రమించాడు ఇందుకోసం కాకినాడ శ్యామ్ ఇన్స్టిట్యూట్లో శిక్షణ పొంది పోలీసు ఉద్యోగానికి సంబంధించిన రాత పరీక్షలు ఫిట్నెస్ పరీక్షలు విజయం సాధించాడు ఈ క్రమంలో రెండు రోజుల క్రితం హెూం మంత్రి అనిత విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఎంపిక లిస్టులో సుంకర గంగార్జున ఎంపిక అయ్యాడు ప్రత్తిపాడు మండలంలో ఈ సంవత్సరంలో ఏకైక కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన ఏకైక వ్యక్తిగా గుర్తింపు పొందాడు దీంతో ఒమ్మంగి గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు గంగార్జున అభినందనలతో ముంచెత్తారు ఈ సందర్భంగా సుంకర గంగార్జున మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులు ప్రోత్సాహం మేరకే ఈ ఉద్యోగం సాధించాలని ముఖ్యంగా తన అన్న హరీష్ వెన్ను తట్టి ఓటమి సైతం గెలుపుగా మలుచుకోవాలని ప్రోత్సహించారని తెలిపారు తల్లిదండ్రులు సుంకర సూర్యవతి సుబ్బారావు అన్న వదినలు హరీష్ కీర్తి ల ఆశీస్సులే కానిస్టేబుల్ ఉద్యోగానికి కారణం అని గంగార్జున తెలిపారు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన గంగార్జున కు ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ రాజా అభినందిచారు

# నిరంతర పరిశీలనతో విధులు చేపడతా

: ఎం.ఉమ
అలసత్వం, రాజీ లేకుండా పనిచేస్తా
సిడిపిఓగా ఎం.ఉమ పదవి బాధ్యతలు
ఐసిడిఎస్ శాఖలో 30 ఏళ్ల పాటు వివిధ హోదాల్లో సేవలు
రాజోలు నుండి పాలకొల్లు ప్రాజెక్టుకు సిడిపిఓగా బదిలీ



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ , పోడూరు, ఆగస్టు- 4:** ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సిడిపిఓ గా బాధ్యతలు చేపట్టిన నేను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను నిరంతర పరిశీలనతో విధులు చేపడతానని ఎం. ఉమ అన్నారు.ఐసిడిఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సీడీపీఓగా మానుకొండ ఉమ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిడిపిఓగా పనిచేస్తున్న సిహెచ్.ఇందిర బదిలీపై వెళ్లారు. ఈ స్థానానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు ప్రాజెక్టు సిడిపిఓగా పనిచేస్తున్న ఎం.ఉమ బదిలీపై ఇక్కడికి వచ్చారు. విశాఖపట్నం జోన్, విజయనగరం ఎస్ కోట ప్రాజెక్ట్ లో ఆమె పని చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం లేకుండా పనిచేస్తాను అన్నారు. ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాలకొల్లు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలను నిరంతరం పరిశీలిస్తామన్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు సిడిపిఓ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సూపర్వైజర్లు మోహన్ గాంధీ, పద్మావతి, అంగన్వాడి పాలకొల్లు ప్రాజెక్టు లీడర్ పీతల రాజమణి, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బీ.టెక్ ఫ్రెషర్స్‌కి ఓరియంటేషన్ కార్యక్రమం





**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు మొదటి సంవత్సరం బీ.టెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డా. పి. శంకర్ గారు విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు అందించారు. అధ్యయన కాలం మొత్తం విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావం, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాజెక్టుల రూపకల్పనలో నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పరిశోధనల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ: గత 24 సంవత్సరాలుగా ఈ సంస్థ సాంకేతిక విద్యలో నూతన ప్రథమాలను నెలకొల్పింది. గ్రేడ్, అటానమస్ హోదా కలిగిన ఈ కళాశాల, తల్లిదండ్రుల కలలను నిజం చేసేందుకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. స్మార్ట్ హ్యాకతాన్ వంటి టెక్నికల్ ఈవెంట్ల ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను మెరుగు పరుచుకుంటున్నారు. విద్యార్థుల కోసం పరిశ్రమలకు అనుగుణంగా కోడింగ్, ప్రోగ్రామింగ్ శిక్షణలు ఇవ్వడమే కాక, శిక్షణ సంస్థలతో భాగస్వామ్యం ద్వారా 100 ప్లేస్‌మెంట్లకు అవకాశాలు కల్పిస్తున్నాం . అకాడమిక్ మరియు నాన్-అకాడమిక్ ప్రతిభ గల విద్యార్థులకు గుర్తింపుగా జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ హీరా రాజ్‌పుత్ మాట్లాడుతూ: సామాజిక మాధ్యమాల బానిసలుగా కాకుండా, విలువలతో కూడిన విద్యను అభ్యసించి, లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ హెడ్ డా. ఎన్. నాగేంద్ర, ఇతర శాఖాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యారంభానికి మార్గదర్శకంగా నిలిచిన ఈ కార్యక్రమం ప్రశంసలు అందుకుంది.

# వెల్దుర్తి ఐసిడిఎస్ ఆఫీసు నందు మూడు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపు





**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు.04** వెల్దుర్తి ఐసిడిఎస్ ఆఫీసు నందు మూడు సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపులో భాగంగా సెక్టార్లకు సంబంధించిన సూపర్వైజర్లకి, ప్రభుత్వం ఇచ్చిన 2 జి.బి మొబైల్స్, పనిచేయనందున, బాల సంజీవిని పోషణ ట్రాకర్, ఎఫ్ ఆర్ ఎస్ ఆప్పులలో, పనిచేయడానికి మొబైల్ సపోర్ట్ చేయనందున, సూపర్వైజర్లకు, ఐదు సెక్టార్లకు సంబంధించి, మొబైల్స్ అన్ని రిటర్న్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఫైవ్ జి బి మొబైల్స్ ఇస్తూ, తక్షణమే 26 వేల రూపాయల గౌరవ వేతనం ప్రకటించి, మిగతా సమస్యలన్నీ పరిష్కరించే దాకా, మొబైల్ వర్క్ అంత స్టాప్ చేస్తున్నామని, ఓన్లీ మాన్యువల్ గా రికార్డులలో, సంతకాలు పెట్టించుకుని, టేక్ హోమ్ రేషన్ ఇస్తూ పనిచేస్తామని, తక్షణమే గ్రాజువిటీ జీ.వో సవరించాలని, స్వచ్ఛందంగా రిజైన్ చేసి వెళ్లిన వారికి 1972 యాక్ట్ ప్రకారం గ్రాజిడ్యూటీ చెల్లించాలని, మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా తక్షణమే గుర్తించాలని, మెనూలో మార్పులు చేర్పులు చేయాలని, బిల్లులు పెంచాలని, నెల,నెల బిల్లులు చెల్లించాలని, సంబంధిత అధికారులకు, తెలియజేస్తున్నాము పై అధికారులు ఎలాంటి వత్తిడికి గురి చేయకూడదని, ఇప్పటికే వర్కర్లంతా చాలా విసిగి వేసారి పోయామని, అనారోగ్యాలకు గురి అయి చాలా బాధలు పడుతున్నామని ప్రశాంతంగా పనిచేసుకునే వెసులుబాటును కల్పించాలని, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జె శ్రీ లలిత, జిల్లా అధ్యక్షురాలు ఎస్ చాందిని, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సంధ్య సుజాత, పత్రికల ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ మొబైల్స్ వచ్చే కార్యక్రమంలో, సెక్టార్ లీడర్లు, ఈదమ్మ విజయ, వెంకటేశ్వరి, సునీత, విజయలక్ష్మి, పద్మ, ఈశ్వరి, లక్ష్మి కిషోరి, రేణుక, షమీనా, షబానా, సరస్వతి, రామలక్ష్మి వీరితోపాటు 100 మంది దాకా అంగన్వాడీ టీచర్లు మొబైల్స్ అందజేశామని తెలియజేశారు. అభివందనములతో చాందిని జిల్లా అధ్యక్షురాలు ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అను బంధం

# చిరు వ్యాపారు షాప్ లకు వేసిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలి.




**పోడూరు, ఆగస్టు 4,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** చిరు వ్యాపారం కొట్టులకు వేసినవిద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలని సిపిఎం నాయకులు పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు కొత్తపేటలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు షాప్ లకు, ఇళ్లకు బిగించ వద్దంటూ సోమవారం ఇంట్టింటికి సిపిఎం ఆధ్వర్యంలో ఆయన కరపత్రాలు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు వేయించుకుంటే అధిక కరంటు బిల్లు వస్తుందని,సెలఫోన్ మాదిరిగా ముందు రీఛార్జ్ చేయించుకోవాలి లేకపోతె కరెంట్ కట్ అవుతుందన్నారు.ప్రతీ నెలాబిల్లు పెంచు తారని ఇలాపెంచటం వల్ల పెద్ద కంపినీలు రూ 23 లక్ష ల కోట్లు ప్రజలనుంచి లాకుంటారని ఆయన తెలిపారు.సింగిల్ ఫేస్ కి రూ 9 వేలు త్రి ఫేస్ కి రూ17 లు మననుంచి లాకుంటారని, తరవాత మల్లి మీటర్ మార్చుకోవలసిందే మళ్లీ డబ్బులు కట్టాల్సిందే గంట గంటకు రీడింగ్ తీస్తారని వివరించారు.పగలు కంటే రాత్రి వాడే కరెంటుకి అధికబిల్లులు వసూలు చేస్తారన్నారు.వేసవి కాలంలో ఎక్కువబిల్లు వసూలు చేస్తారని,మన ఇంటికి బిల్లువచ్చాక తప్పులు ఉంటే సమాధానం చెప్పారన్నారు.దయచేసి అందరూ స్మార్ట్ మీటర్లు వెయ్యవద్దని చెప్పండిని బలవంతంగా మీటరు బిగి స్థామంటే వాళ్ళమీద కేసు వేస్తామనండని,స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించండని ఆయన ప్రజలకు స్మార్ట్ మీటర్లు గురించి వాటి అనార్థాల గురించి ఆయన అవగాహన కల్పించారు.

## జనసేన అభ్యర్థి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరణ,,,



**సిద్ధవటం ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్)** రాజంపేట నియోజకవర్గ ఒంటిమిట్ట మండలం ఉప ఎన్నిక జడ్పీటీసీ జనసేన అభ్యర్థిగా రాటాల రామయ్య నామినేషన్ వేయగా, జనసేన పార్టీ అదేసాల మేరకు కూటమి ప్రభుత్వం టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీల పొత్తు ధర్మంతో కలిసి పోటీ చేస్తుండడంతో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాటాల రామయ్య నామినేషన్ పత్రాన్ని వెనక్కి తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి పోటీ చేస్తున్నారని, ఒత్తు ధర్మాన్ని పాటించి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కూటమి తరపున అన్ని పార్టీలు కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలని, అందరం కలిసి పని చేస్తే గెలుపు సులువు అవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు

## పామిడి భోగేశ్వర స్వామికి విశేష పూజలు...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** పామిడిలోని పురాతన భోగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రాతఃకాల అభిషేకాలు, విశేష సుఘంద పుష్ప అలంకరణ చేశారు. భోగేశ్వర స్వామికి భజనమండలి వారు భజనలు చేశారు. ఓం నమఃశివాయ మంత్రం స్మరిస్తూ చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున దర్శించుకున్నారు...

## ఒంటిమిట్టకు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి రాక



**సిద్ధవటం ఆగస్టు 4 ( ప్రజా జ్యోతి న్యూస్,)** రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం ఒంటిమిట్ట మండలానికి రానున్నారు. జెడ్పిటిసి ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం 11 గంటలకు రాజంపేట పార్లమెంటు ఇంచార్జి శ్రీ చమ్మర్థి జగన్ మోహన్ రాజు , టిడిపి పార్టీ మండల అధ్యక్షులు శ్రీ గజ్జల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి గెలుపు కోసం ఇంటింటి ప్రచార కార్యక్రమం, చేపట్టనున్నారు. మండల పరిధిలోని కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.


## కర్నూల్ బీ క్యాంపు 22వ వార్డు ఆరూరనగర్లో సుపరిపాలన తొలి అడుగు

రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సుపరిపాలనలో తొలి అడుగులో పాల్గొన్నాడు



**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు.04** కర్నూలులో ఆరూరనగర్. బి. క్యాంప్ 22 వార్డులో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ సుపరిపాలనలో తొలిఅడుగులో పాల్గొన్నారు 22వ వార్డు కో కస్టర్ ఇంచార్జ్ సయ్యద్ జమీల బేగం ఆధ్వర్యంలో మంత్రి టీజీ భరత్ అడ్వాన్స్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి వార్డు ప్రజలతో కట్ చేయడం జరిగింది జమీల బేగం మాట్లాడుతూకూటమి ప్రభుత్వం సుపరిపాలనలో భాగంగా ప్రజలతో చాలా సంతోషంగా ఉందని అన్నారు మా సీఎం ప్రజల వ్యక్తి ప్రజలకు ఇచ్చిన హామీలను ఐదు సంవత్సరాల్లో అమలు చేస్తామని తెలిపారు ఆగస్టు 15 తారీకు ఉచిత బస్సు అమలు చేస్తామని అన్నారుకార్యక్రమంలో 22వ వార్డు పెద్ద కో క్లస్టర్ ఇంచార్జి సయ్యద్ జమీల బేగం టిడిపి శ్రీనివాసులు హరి బాలు శంకర్ రాజు రంగ గోపి ఈశ్వర్ సాయి రాజు మున్నా ఆసియా తెరనాథ్ మోహన్ కర్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు

## కర్లపాలెం పెదపులుగువారిపాలెం రహదారి అభివృద్ధికి నిధుల ప్రతిపాదన



**బాపట్ల ఆగస్టు 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల నియోజకవర్గంలో కీలకంగా మారిన కర్లపాలెం నుండి పెదపులు గువారిపాలెం వరకు రహదారి పరిస్థితి తీవ్రంగా దెబ్బతిన్నదని, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు .రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు వెలగపూడి సచివాలయంలో మంత్రిని కలిసి రహదారి పరిస్థితిని వివరించిన ఆయన, నూతన రహదారి నిర్మాణానికి తగిన నిధులను మంజూరు చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఈ రహదారి గ్రామాలకు జీవనాడిగా మారిందని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సహా విద్యార్థులు, ఉద్యోగులు తరచుగా ప్రయాణిస్తున్న నేపథ్యంలో తక్షణమే అభివృద్ధి చర్యలు ప్రారంభించాల్సిన అవసరం ఉందని మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళగా ,మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# జిల్లా కలెక్టర్ మురళి అధికారులకు హెచ్చరిక: ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు


అనుమతి లేకుండా అధికారులు కార్యాలయం విడిచితే చర్యలు
బంగారు కుటుంబాల మ్యాపింగ్‌పై సమీక్ష
నీడ్ బేస్డ్ సర్వేలో కలెక్టర్ అసంతృప్తి
పింఛన్ల పంపిణీ, యూరియా కొరతపై దృష్టి పెట్టండి
హర్ గర్ తిరంగా కార్యక్రమానికి పిలుపు
పిల్లల దత్తతపై కట్టుదిట్టమైన ఆదేశాలు




**బాపట్ల ఆగస్టు 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సమావేశంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, ఆలస్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హెచ్చరించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా 205 వినతులను స్వీకరించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతి ఫిర్యాదుపై స్పందిస్తూ, పరిష్కారం అనంతరం దరఖాస్తుదారులకు ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పీజీఆర్ఎస్ లో వచ్చిన విజ్ఞప్తుల ఆడిటింగ్ కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు. పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయడంపై సమీక్ష నిర్వహించారు. కొంతమంది మార్గదర్శకుల అర్హతపై గ్రామసభల ద్వారా పున:పరిశీలన చేసి, అనర్హుల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని స్పష్టం చేశారు. వేమూరు, పర్చూరు, బాపట్ల, అద్దంకి, చీరాల, రేపల్లెలలో నీడ్ బేస్డ్ సర్వే పూర్తి కాకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రేపటితో చివరి రోజు కావడంతో వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా కేంద్రం చేపట్టిన "హర్ గర్ తిరంగా" కార్యక్రమాన్ని జిల్లాలో మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్టు వివరించారు. విద్యార్థుల కోసం 'మై తరంగ' పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ఆగస్టు 15న ప్రశంసా పత్రాలు ఇవ్వాలని సూచించారు పిల్లలను చట్టబద్ధంగా మాత్రమే దత్తత తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇతర మార్గాల ద్వారా తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత వివరాల కోసం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగాన్ని సంప్రదించాలన్నారు .పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరినీ చట్టపరంగా నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి లభించే సహాయం అందించేందుకు ఆధార్ సహా పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ శాఖల పోస్టర్లు. వీటిలో కాలానికి నడిసొచ్చే పిల్లలు, పాఠశాల విద్య,తల్లిపాల వారోత్సవం, కంటి ఆరోగ్యం, నులిపురుగుల నిర్మూలన పోస్టర్లును ఆవిష్కరించారు. జిల్లా అధికారులు సెలవు, కోర్టు పనులు లేదా శిక్షణల నిమిత్తం ప్రధాన కార్యాలయం వదిలి వెళ్ళేటప్పుడు అనుమతి తప్పనిసరి, లేదంటే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, పిడిఆర్‌డిఏ శ్రీనివాసరావు, రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం,అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం:

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి సోమవారం గుంతకల్లు పట్టణంలోని 36,37 వార్డుల నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ఇన్చార్జి చికెన్ జగన్ వార్డులోని ప్రజలతో కలిసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను, గుమ్మనూరు నారాయణ స్వామిని వార్డులోకి ఘనంగా ఆహ్వానించి శాలువాలు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులలో ఇంటింటి కి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్స రం కాలం నుండి ప్రజలకు చేసిన మంచిని అభివృద్ధి కార్యకక్రమాలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అన్నిన్నిటిని ఒక్కోటిగా నెరవేరుస్తూ వస్తున్నారని,అవ్వ తాతలకు 4000పెన్షన్, మహిళలకు సంవత్సరానికి 3గ్యాస్ సిలిండర్లు, ముక్యంగా సూపర్ సిక్స్ లో అతి ముఖ్యమైనది తల్లికి వందనం మొన్నటి రోజున రైతన్నకు అండగా నిలిచేందుకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 7000రూపాయలు రైతన్నల ఖాతా లో జమ చేశారు. ఇంత కుముందు ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో ఇంట్లో ఒకరికి మాత్రమే డబ్బులు ఇచ్చేవారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో నారా చంద్రబాబు నాయుడు ఇంట్లో ఎంతమంది బడికి వెళ్లే వారు ఉంటే అంతమంది కి తల్లికి వందనం డబ్బులు ఇచ్చి పేద కుటుంబా లకు ఎంతో మంచి చేసారని ఎమ్మెల్యే తెలిపారు,అలాగే వైసీపీ ప్రభుత్వం రైతన్నకు 7500 మాత్రమే ఇచ్చేది ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 14000 వేల రూపాయలు ఇస్తుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం కూడా అమలు చేస్తారు ఇంక మిగిలిన హామీలు కూడా త్వరలోనే నెరవేర్చి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తన చిత్త శుద్ధిని నిరూపించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు 36,37 వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 67 మంది ప్రజల సమస్యలపై స్పందన


పరిష్కారంలో అలసత్వం సహించం బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరిక
పరిష్కారానికి గడువు లేకపోతే శాఖాపరమైన చర్యలు
పి,జి,ఆర్,ఎస్ లో ఎవరైనా నిర్భయంగా తమ సమస్యలు చెప్పుకోవచ్చు ఎస్పీ భరోసా




**బాపట్ల ఆగస్టు 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో 67 మంది అర్జీదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్‌కు వ్యక్తంగా విన్నవించారు. చట్టపరంగా, గడువులోపే ప్రతి సమస్యను పరిష్కరించాలని ఎస్పీ స్పష్టంగా పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీలను స్వీకరించిన వెంటనే ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి వివరాలు తెలియజేసి, తక్షణమే విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం జరుగుతుంది. ఎవరైనా నిర్భయంగా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయవచ్చు,అని ఎస్పీ చెప్పారు. చట్టపరంగా విచారణ జరిపి నిర్ణిత గడువులో సమస్య పరిష్కారం జరగకపోతే సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు తదితర అంశాలపై ప్రజలు అర్జీలు ఇచ్చారు. అందిన ప్రతి సమస్యను సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపి తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టారు. ఈ సమావేశంలో సీసీఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


# అత్యంత వైభవంగా ధర్మకర్తల మండలి కమిటీ ప్రమాణ స్వీకారం

పెనుమదం శ్రీ ఉమా అగస్తేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా తంగెళ్ల సత్యనారాయణ, ట్రస్టీలు
పలువురు ప్రముఖుల సత్కారంతో ఘనంగా మహోత్సవం




ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ పోదూరు, ఆగస్టు – 4 : పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం పెనుమదంలో కొలువైన శ్రీ ఉమా అగస్తేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ధర్మకర్తల మండలి కమిటీ ప్రమాణ స్వీకారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గా తంగెళ్ల సత్యనారాయణ, (సభ్యులు) ట్రస్టీలుగా అడబాల కనకదుర్గ, కొండపల్లి వెంకట పెద్దింట్లు, దొండపాటి శైలజ, చోరపల్లి ప్రభాకరరావు, మేడిది చంటిబాబు, మండపాక సూర్యనారాయణ, యడ్లపల్లి అమ్మాజీ, కొండవీటి నీరజ కుమారి, కొండవీటి చంద్రశేఖరరావులు ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ ఈవో కమిటీ సభ్యులచే ప్రమాణం చేయించారు. తొలుత స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్మన్ తంగెళ్ల సత్యనారాయణ, ట్రస్టీలను పలువురు ప్రముఖులు పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ తంగెళ్ల సత్యనారాయణ, ట్రస్టులు అన్నారు. ఆలయ చైర్మన్, ట్రస్టీల పదవులను ఇచ్చినందుకు రాష్ట్ర జలవనుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయంలో పూజలలో భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. తను సత్కరించడానికి వచ్చిన ప్రముఖులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, టిడిపి మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, టిడిపి గ్రామ అధ్యక్షుడు కడలి ఆంజనేయులు, నీటి సంఘం అధ్యక్షులు దేవరపు దొరబాబు, నాయకులు నూటికుర్తి శ్యాంబాబు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**తాళ్లపూడి, ఆగస్టు 4 , ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పోచవ రం గ్రామ పంచాయతీ నుండి బదిలీ పై వెళ్లిన సచివాలయం సిబ్బంది కి గ్రామ సర్పంచ్ కాకర్ల హేమలత, కార్యదర్శి ఈతకోట. రామలక్ష్మి ఆధ్వర్యం లో సోమవారం ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఇప్ప టివరకు గ్రామంలో ఎంతో అంకిత భావంతో సేవలం దించినందుకుధన్యవాదాలు తెలిపారుబదిలీ కాబడిన సిబ్బందిని సాలువాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో వైకాపా మాజీ మండల కన్వీనర్ కాకర్లవెంకటేశ్వరరావు తో పాటు సచివాలయం సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు

## ఇస్కాన్ అవుట్ పోస్ట్ మందిరం ప్రారంభోత్సవానికి భక్తులు రావాలి




**తాళ్లపూడి, ఆగస్టు4, ప్రజాజ్యోతి న్యూస్** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ రాజమండ్రి వారి ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలం పోలీస్ స్టేషన్ పక్కన ఇస్కాన్ తాళ్లపూడి అవుట్ పోస్ట్ మందిరం ఈనెల ఆరవ తారీఖున బుధవారం శ్రీ మాన్ శ్యామాంగ శ్రీనివాస్ దాస్ ప్రభూజి ఆధ్వర్యంలో ప్రారంభో త్సవం జరుగునని ఇస్కాన్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా శ్రీమాన్ సత్య గోపీనాథ్ హాజరవుతున్నారని అన్నారు. బుధవారం ఉదయం 8 గంటల కు జగన్నాథ్ బలదేవ్ సుభద్ర దేవి వార్లకు మహా అభిషేకం, హారతి భోగ నైవేద్యాలు సమర్పించడం జరుగుతుందని అన్నారు. ఉదయం 9:30 నుండి హెచ్. జి. సత్య గోపీనా థ్ ప్రభూజి వారిచే ఆధ్యాత్మిక ప్రవచనం నిర్వహించబడినని అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా ప్రసాద వితరణ జరుగునని అన్నారు. ఈ మహా పుణ్య కార్యక్ర మములో తాళ్లపూడి మండల మరియు పరిసర గ్రామ భక్తు లు పాల్గొని జయప్రదం చేయా లని కమిటీ సభ్యులు కోరారు.

## సుండుపల్లె మండల బిజెపి ఉపాధ్యక్షుడు సుధాకర్ ఆద్వర్యంలో నిర్వహించిన బిజెపి కార్యవర్గ సమావేశం..



**సుండుపల్లె ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలంలో నిర్వహించిన బిజెపి కార్యవర్గ సమావేశంలో బీజేపీ రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి మాట్లాడుతూ..ఈ నెల 10 వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ గారు, అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా రాయచోటికి వస్తున్నారు. ఈ సందర్భంగా సుండుపల్లె మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంగా తెలిపారు, త్వరలోనే జిల్లా అధ్యక్షులు కూడా అన్ని పర్యటనలో భాగంగా చుండుపల్లె మండలం కు కూడా రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమంకు సుండుపల్లె మండల మాజీ మండల అధ్యక్షుడు నాగరాజ, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర, జిల్లా నాయకుడు వెంకట్రామరాజు సీనియర్ నాయకులు గోపాలరాజు సుబ్బరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**తాళ్లపూడి, ఆగస్టు 4 , ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పోచవరం గ్రామ పంచాయతీ నుండి బదిలీ పై వెళ్లిన సచివాలయం సిబ్బంది కి గ్రామ సర్పంచ్ కాకర్ల హేమలత, కార్యదర్శి ఈతకోట.రామలక్ష్మి ఆధ్వర్యం లో సోమవారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్ప టివరకు గ్రామంలో ఎంతో అంకిత భావంతో సేవలం దించినందుకుధన్యవాదాలు తెలిపారు బదిలీ కాబడిన సిబ్బంది ని సాలువాలతో సన్మానించి ఘనం గా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్ర మంలో సొసైటీ అధ్యక్షులు, అనపర్తి. ప్రసాద్, వైకాపా మాజీ మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, చలపాటి. ప్రకాష్ తో పాటు సచివా లయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 12 వ వార్డ్ బేతల్ కాలనీలో పర్యటించిన మంత్రి వర్యులు సతీమణి మండిపల్లి హరితమ్మగారు మరియు రాహుల్ రెడ్డి గారు...



**పలువురు టిడిపి కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వాళ్లను ఆప్యాయంగా పలకరించి వాళ్ళ కష్టసుఖాలు గురించి తెలుసుకున్న హరితమ్మ గారు**

**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రాయచోటి పట్టణం 12 వ వార్డు బేతల్ కాలనీలో మదనమోహన్ ఆధ్వర్యంలో సుడిగాలి పర్యటన చేసి రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సతీమణి హరితమ్మ గారు మరియు వారి సోదరుడు రాహుల్ రెడ్డి గారు.. ఈ సందర్భంగా పలువురు టిడిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి, వారికి భరోసానిచ్చిన హరితమ్మగారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డ్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎస్పీ గారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**బాధితులకు సత్వర న్యాయం అందించండి.. పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు.**





**రాయచోటి, ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్,. గారు. పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి ఎస్పీ గారు అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో అర్జీలు సమర్పించవచ్చన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని సత్వరం న్యాయం చేస్తామన్నారు. నడవలేని స్థితిలో ఎస్పీ గారి కార్యాలయానికి వృద్ధురాలు, ఆమె దగ్గరకే వెళ్ళి సమస్యను తెలుసుకున్న ఎస్పీ గారు. సమస్యను పరిష్కరించాలని ఆదేశం. లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం వడ్డెపల్లి గ్రామం నుండి బత్తల సుబ్బమ్మ అనే వృద్ధురాలు తన సమస్యను చెప్పుకునేందుకు ఎస్పీ గారి కార్యాలయానికి వచ్చారు. ఎస్పీ గారు ఆమె వద్దకే వెళ్లి సమస్య విన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ గారు చట్ట పరిధిలో వృద్ధురాలి సమస్యను పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ గారిని ఆదేశించారు.

# బద్వేల్ రెవెన్యూ ఆర్డిఓ ఆఫీసు దగ్గర ధర్నా

**గోపవరం ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్)** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు బద్వేల్ రెవిన్యూఆర్డీవో ఆఫీస్ దగ్గర ధర్నా చేయడమైనది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జిల్లాసిపిఎం కార్యదర్శి జి చంద్రశేఖర్ మాట్లాడుతూ కాశినాయన మండలంలో లోని కొన్ని గ్రామాలలో భూములు కబ్జాలకు గురవుతున్నాయి. 300 వందల సంవత్సరాల నుండి పేదవాలు ఉన్నారు కనీసం ఎకరంభూమిలేని నిరుపేదలు చాలామంది ఉన్నారు. అలాంటివారికి భూమి పంచకుండా. ఫారెస్ట్ రేంజ్ కి అప్పగించాలని ప్రభుత్వం చూస్తుంది. బడుగు బలహీన వర్గాలు పైన ఈ ప్రభుత్వాలకు. చిన్న చూపు అందుకే మా భూమి మాదే అనే కార్యక్రమం మీద ఉద్యమం చేపట్టి . భూమి లేని వారికి భూమినీ కల్పించాలని. ఒక్కొక్కరికి మూడు ఎకరాలు చొప్పున. ఎస్సీలకు ఎస్ టి లకు పేద రైతులకు ప్రతి ఒక్కరికి భూమిని పంచాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అలాగే భూమిని పంచనిచో మేము భూ పోరాటం చేసి ఎర్రజెండాలు నాటి ఆ భూమి పేదల ద్వారానే మేము సాగు చేయిస్తాం. అని ఆయన అన్నారు. ఇలాగే పెద్ద పెద్ద వాళ్ళు కబ్జాలు పాల్పడి భూములు అక్రమంగా ఆక్రమించుకొని ఆ భూమి చుట్టూ కంచెలు వేసుకొని. వేల కోట్లు పలికే ఆ భూములు పేదవాళ్లకు చెందకుండా పెద్దవాళ్లు పంచుకుంటున్నారు. పేదవాడు పేదవాడిగిన మిగిలిపోతున్నాడు. పెద్దవాళ్లు ఇంకా పెద్దవాళ్ళు అయిపోతున్నారు. ఇదేనా ఈనాటి సమానత్వము ఇదేనా ఈనాటి పేదవాడికి జరిగే న్యాయము. అందుకే పేద వాళ్ళ తరఫున సిపిఎం పార్టీ ఎప్పటికీ పోరాడుతుంది పేదల పక్షాన నిలబడుతుంది అందుకే మేము భూ పోరాటం చేసి మా వంతుగా మేము న్యాయం చేస్తామని హెచ్చరిస్తున్నాం అని ఆయన అన్నారు.



# యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లె లో ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో మమేకమైన గడికోట

**శ్రీకాంత్ రెడ్డి, సుగవాసి బాల సుబ్రమణ్యం లు**





**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** రాయచోటి మండలం యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లెలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం లు పర్యటించారు. ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో గడికోటశ్రీకాంత్ రెడ్డి, సుగవాసి బాల సుబ్రమణ్యం లు మమేకమయ్యారు.ప్రజల కష్ట నష్టాలను అడిగి తెలుసు కున్నారు. వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యం లు యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లె కు చెందిన బుడ్డా రామిరెడ్డి కుమార్తె అపర్ణ, మహేష్ ల వివాహ రిసెప్షన్ కు శ్రీకాంత్ రెడ్డి, బాలసుబ్రమణ్యం,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, పల్లపు రమేష్ లు హాజరై వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, వైఎస్ఆర్ సిపి ఐటి వింగ్ ధర్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, నాయకులుశ్రీనివాసులు రెడ్డి, అమరనాధ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నిమ్మనపల్లె శ్రీనివాసులు రెడ్డి, మారం. రామాంజులు రెడ్డి, యర్ర బయన్న, నల్ల బయన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమించుకున్న భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలి

**వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి డిమాండ్.**




**బద్వేల్ ఆగస్టు 4 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలో టిడిపికి చెందిన రంగసముద్రం చెరువు ఆయకట్టు చైర్మన్ చెరుకూరి వీర చంద్రాయుడు భూ ఆక్రమణలు బయటపెట్టిన వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 కోట్ల రూపాయలు విలువచేసే భూ అక్రమాలపై ఆధారాలతో సహా బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ గారికి వినతి పత్రం అందజేశానన్నారు. ఆక్రమించుకున్న భూమిని అధికారులు స్వాధీనం చేసుకోవాలంటూ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు చెరువులు పంట కాలువలు ఆక్రమించి కోట్ల రూపాయల విలువచేసే భూ ఆక్రమణకు పాల్పడ్డారన్నారు త్వరలో చెరుకూరి వారి మరో 500 ఎకరాల భూ ఆక్రమణల పై ఆధారాలతో సహా బయటపెడతానని వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణ రెడ్డి మీడియా సమావేశంలో అన్నారు.

# అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీలో గందరగోళం.

**గ్రూపులుగావిడిపోయిన నాయకులు.**

**అనంతగిరి మండలం. ఆగస్టు 4. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం మండల గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించాలని నియోజకవర్గాల ఇంచార్జిలకు ఆదేశాలు జారీ చేస్తూ మండల అబ్జర్వర్లను. నియోజకవర్గ పరిశీలకులను నియమించి మండల. గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించి పూర్తిచేయాలని కోరిన నేపథ్యంలో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీలో గందరగోళం మొదలై నాయకులు రెండు గ్రూపులుగా అని. మరో వర్గం అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్. ఏ.పీ ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దొన్ను దొర వర్గమని బహిరంగ చెప్పుకుంటున్నారు. ఇలా ఉండగా పార్టీ ఆదేశాల మేరకు ఇన్చార్జ్ హోదాలో దొన్ను దొర కొద్దిరోజుల క్రితం అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా సోవెరీసుబ్బారావును. మండల ప్రధాన కార్యదర్శిగా మజ్జి భీమరాజును నియమించిప్రకటన విడుదల చేశారు. అప్పటినుండి కొందరు నాయకులుదొరనిర్ణయాన్న వ్యతిరేకిస్తూ గ్రూపుగా ఏర్పడి దొర ఆదేశాలను దిక్కరిస్తూ తిరుగుబాటు జెండా ఎగరేశారు. మండల.గ్రామ కమిటీ ఎన్నికలు తిరిగి నిర్వహించాలని పార్టీకి ఫిర్యాదు చేశారు. అయితేఇటీవల కాలంలో గ్రామ కమిటీ ఎన్నికల నిర్వహణ పూర్తి చేయగ మండల కమిటీ ఎన్నిక నిర్వహణ జరుగుతుందని.నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు గ్రామ కమిటీ సభ్యులకు.అధ్యక్ష పోటీలో ఉన్న వారికి సమాచారం అందించడం జరిగింది. సమాచారం మేరకు అధ్యక్ష రేసులో ఉన్న సుబ్బారావు వర్గీయులు సమయానికి హాజరై పోటీకి సిద్ధంగా ఉన్నప్పటికీ అధ్యక్ష రేసులో ఉన్న నరేంద్ర వర్గీయులు పరిశీలకులు ఇచ్చిన సమయానికి హాజరు కాకపోవడంతో ఎన్నిక వాయిదా వేసి పరిశీలకులు పార్టీ పనుల నిమిత్తం వెళ్ళ?

## భారత రాజ్యాంగం కేవలం ప్రమాణ గ్రంథం కాదు 142కోట్ల మంది భారతీయుల తలరాతలను మార్చే శాసన గ్రంథం:

**డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్**




**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):**భారత రాజ్యాంగం కేవలం ప్రమాణ గ్రంథం కాదు 142కోట్ల మంది భారతీయుల తలరాతలను మార్చే శాసన గ్రంథం అని గుంతకల్లు రెవిన్యూ డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కంపెనీ వెంబర్ డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ విద్యార్థులకు తెలియజేశారు. సోమవారం విడపనకల్ మండలంలో ఏపీ మోడల్ జూనియర్ కళాశాల యందు మరియు కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయం నందు గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఎస్.హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలతోపాటు రాజ్యాంగం చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగంమైన మన భారత రాజ్యాంగంలో బడుగు, బలహీన వర్గాలకు చేయూతనిచ్చే అనేక అంశాలు ఉన్నాయని సంపూర్ణ భారతీయ పౌరునిగా మార్చే శక్తి ఒక భారత రాజ్యాంగానికి మాత్రమే ఉందని పేర్కొన్నారు అలాగే కళాశాలలో విద్యార్థు లు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు సామాజిక కార్యకర్త నీలకంఠ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అడవిని తలపించే విధంగా ఉన్న జగనన్న కాలనీ




**అన్నమయ్య జిల్లా ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా జగనన్నకాలనీలలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమవుతున్న అధికారులు లబ్ధిదారులు గృహాలు నిర్మించుకునేందుకు సరైన రహదారి లేనందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ప్రస్తుతం మౌలిక సదుపాయాలలో భాగంగా ఉచిత నేటి సరఫరా కూడా కాంట్రాక్టర్ లబ్ది కోసమే చేస్తున్నారని డబ్బులు ఇవ్వడం లేనిదే నీళ్లు పట్టడం లేదని కాలనీలలో ఉన్న బోర్లు మొత్తం బంద్ చేశారని పలువురు ఆవేదన ఎక్కడ చూసినా పెద్దపెద్ద గుండ్లు, చెట్లు ఉండడంతో అరకొర ఇల్లు నిర్మించి వదిలేస్తున్న వైనం సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్న కల కలగానే మిగిలిపోతుందని ఎంతమంది అధికారులకు చెప్పిన పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు అధికారులేమో గృహాలు నిర్మించండి అని ఒత్తిడి చేస్తున్నారని కాలనీలోని రోడ్లు అడవిని తలపించే విధంగా ఉంటే ఎలా ఇల్లు నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ చేసుకుని హౌసింగ్ కాలనీలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతున్న లబ్ధిదారులు.ం

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం

**ఐసిడిఎస్ సిడిపిఓ లలిత**




**ప్రజా జ్యోతి తుగ్గలి** మండల కేంద్రమైన తుగ్గలి లో సోమవారము తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీని తహసిల్దార్ రవి, డిప్యూటీ ఎంపీడీవో పి. శ్రీహరి, ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ మహబూబ్ బాషా, ఎంఈఓ రామ వెంకటేశ్వర్లు ప్రారంభించారు.అనంతరం జరిగిన తల్లిపాలు వారోత్సవ వేడుకలలో పత్తికొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ లలిత మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే వచ్చే మురుపాలు ప్రతి బిడ్డకు తల్లి తప్పనిసరిగా త్రాగించాలని తెలిపారు.మొదటి 6 నెలలు తల్లిపాలు తప్ప ఇతర పాలు ఇవ్వకూడదు అని తెలిపారు.దీనివల్ల బిడ్డకు వ్యాధి నిరోధ క శక్తి పెరిగి ఎటువంటి అంటూ వ్యాధులు రాకుండా తోడ్పడుతాయని,బిడ్డ అన్ని దశల్లోనూ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందని, బిడ్డ మానసికంగా ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో తోడ్పడతాయని, తల్లిపాలుకు మించిన శక్తి, ఆహారం ఎందులోనూ ఉండదని తెలియజేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ కి,ప్రసవించిన ప్రతి తల్లికి, వారి ఇంటి నందు కుటుంబ సభ్యులకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంబికా, త్రివేణి, అంగన్వాడి కార్యకర్తలు అరంజ్యోతి, కాంతమ్మ ,రమీజా, జయలక్ష్మి, ఆశా కార్యకర్తలు నాగమ్మ, షకీనాబి, ఆనందమ్మ, ఎస్తేరాని, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్' మహిళలకు రక్షణ








**ఆమదాలవలస,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వం, హోం శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన శక్తి యాప్ ' మహిళలు, బాలికల అత్యవసర సమయాల్లో రక్షణ కల్పించేందుకు రూపొందించిన ఆయుధమని శక్తి టీం ఎస్సై జి.వాసుదేవరావు అన్నారు. సోమవారం తొగరాం హై స్కూల్ వద్ద సోమవారం శక్తి యాప్ పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ఈ యాప్ ద్వారా పోలీస్ సేవలు పొందవచ్చని చెప్పారు. అత్యవసర సమయాల్లో 100, 112, 181, 1091, 1098, 1930, 1972 టోల్ ఫ్రీ నెంబర్ ల సమాచారం అందిస్తే పోలీసులు లొకేషన్ ఆధారంగా మహిళలకు, బాలికలకు రక్షణ కల్పిస్తారని అవగాహన కల్పించారు. పోక్సో యాక్ట్ వల్ల మహిళలకు చట్టం ఏ విధంగా ఉపయోగపడుతుందో నని వివరించారు. బాల్య వివాహాలు చేయడం నేరమని, అటువంటి వివాహాలు ప్రోత్సహించకూడదని, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ఒత్తిడి తెస్తే తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ఎవరైనా బాల్యవివాహాలు చేసినట్లయితే పై తెలిపిన టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. మిస్సింగ్ అయిన వారి గురించి, మానవ అక్రమ రవాణా గురించి ఈ సందర్భంగా శక్తి టీం వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలినాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు జి . రాజశేఖర్ పాఠశాల, శక్తి టీం సిబ్బంది ఉన్నారు.

# యూరియా కొరతపై కలెక్టర్‌కు వైఎస్సార్సీపీ వినతిపత్రం

**రైతుల అవసరాలకు తొందరగా స్పందించాలి**
**మేరుగా నాగార్జున, కోన రఘుపతి**

**బాపట్ల ఆగస్టు 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో యూరియా కొరత తలెత్తడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగు పంటల కాలంలో ఎరువులు సమయానికి అందుబాటులో లేకపోవడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా నాయకులు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిని కలిసి వారు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, ఏపీ మాజీ మంత్రి మేరుగా నాగార్జున, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, రైతుకు కావలసిన



యూరియా, డీఏపీ వంటి ఎరువులు ప్రభుత్వ ధరకు మండల స్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. రైతులను మోసం చేస్తూ అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తున్న పైచిలుకు డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కూడా వారు సూచించారు. రైతే రాజ్నంగా భావించే రాష్ట్రంలో, పంట కాలంలో ఎరువుల కొరత అనేది పెద్ద సమస్య అవుతున్నదని, దీనిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని వారు పేర్కొన్నారు. అవసరమైన ఎరువుల నిల్వలు, సరఫరాలపై దృష్టి పెట్టి



రైతులకు ఏ లోటు లేకుండా చూడాలని వారు కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గాదె మధుసూదన్ రెడ్డి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి జోగి రాజా జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ టాక్స్ రద్దుపై సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం

**వెన్నా శివ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభని సన్మానించిన లారీ యూనియన్ సభ్యులు**

**కాకినాడ ఆగస్టు 4 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** శంఖవరం, రవాణా వాహనదారులకు కూటమి ప్రభుత్వం గ్రీన్ టాక్స్ భారాన్ని తగ్గించడంతో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ ఆధ్వర్యంలో కత్తిపూడి లారీ యూనియన్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభతో కలిసి సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,యువ నేత నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,కత్తిపూడిలో లారీ యూనియన్ ఆఫీస్ వద్ద యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు గౌతు కన్నారావు, గౌతు అర్జబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యఅతిథిగా హాజరవ్వగా యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే సత్యప్రభని ఘనంగా



సన్మానించారు. ఈ సందర్భంగా లారీ యూనియన్ సభ్యుల సమస్యలను వెన్నా శివ ఎమ్మెల్యే సత్యప్రభకి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రీన్ టాక్స్ రద్దు చేస్తానన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఆర్ధికంగా చేయూతనిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం,సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు .గ్రీన్ టాక్స్ రద్దు ద్వారా లారీ యజమానుల కుటుంబాలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని



అన్నారు. లారీ యూనియన్ సభ్యుల అభ్యర్థన మేరకు వారికి అనువైన స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ అధ్యక్షులు దుగ్గిన రాజబాబు, కత్తిపూడి యూనియన్ గౌరవాధ్యక్షులు గౌతు నాగు ,శెట్టి అశోక్ మూర్తి,కూటమి నేతలు యాళ్ల జగదీష్ ,బద్ది రామారావు,జ్యోతుల శ్రీనివాస్, గాబు కృష్ణమూర్తి,కీర్తి శుభాష్,ఇళ్ల అప్పారావు,సాధనాల లక్ష్మీ బాబు, కరణం సుబ్రహ్మణ్యం, బొమ్మిడి సత్తిబాబు,పలివెల సతీష్ తదితర కూటమి నేతలు హాజరయ్యారు.

# చిన శంకర్లపూడి బాధితులకు అండగా వైసీపీ నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు

**కాకినాడ ఆగస్ట్ 4 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలంలోని చిన్న శంకర్లపూడి గ్రామంలో దళిత వాడలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన ఆరు కుటుంబాల బాధితులను నియోజవర్గ వైసిపి నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ముదునూరి మురళీ కృష్ణంరాజు పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున బుర్రి మరిడమ్మ,మానూరి రాజబాబు,ముతకల నాగేశ్వరరావు,పిరాటి అచ్చారావు,పిరాటి అప్పారావు,పులగపూరి సత్యనారాయణ కుటుంబాలకు 60 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ అగ్ని ప్రమాద ఘటన నన్ను తీవ్రంగా కలిసి వేసిందని,బాధితులకు తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. నిరాశ్రయులైన అగ్ని ప్రమాద బాధితులకు మూడేసి సెంట్లు చొప్పున నివేశన స్థలం కేటాయించడంతో




పాటు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నశంకర్లపూడి ఎంపీటీసీ పిల్లా చిన్న,సర్పంచ్ ఏపూరి రామారావు,ముదునూరి సీతారామరాజు,ధర్మవరం ఎంపీటీసీ నానిపల్లి చంటి,యువ



నాయకుడు యాళ్ల రమేష్, బొల్లు నాగేశ్వరరావు,మాజీ ఉప సర్పంచ్ పిడుగు సత్యనారాయణ,లక్కొజు నాగేంద్ర,జువ్వల దొరబాబు,పోకనాటి వెంకటేశ్వరరావు,నల్ల వెంకటేష్,తూపాటి బాబ్జి దెందుకూరి హరిరాజు,గదుల శివ,జువ్వల మునలయ్య శ్రీను, అప్పారావు తిమ్మిశెట్టి రాజా తదితరులు పాల్గొన్నారు

# ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో డిమాండ్స్ డే కలెక్టర్‌కు వినతిపత్రం






**కాకినాడలో జర్నలిస్టుల రాస్తారోకో**
**జర్నలిస్టుల డిమాండ్లకు వైసీపీ మద్దతు**

**అన్నవరం ఆగస్టు 4 ప్రజా జ్యోతి రిపోర్టర్** బి ఎస్ వి ప్రసాద్ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పిలుపు మేరకు సోమవారం కాకినాడలో జర్నలిస్టులు డిమాండ్స్ డే నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు కలెక్టరేట్ ఎదుట చేరుకొని రాస్తారోకో చేస్తూ ప్రభుత్వంపై నిరసన గళం వినిపించారు. అనంతరం కలెక్టర్ షన్మోహన్ సగిలికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాతాడ నవీన్ రాజ్, కార్యదర్శి ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ %-% జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల వైఖరి మారాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు ఇళ్ల స్థలాల కోసం జీఓలు జారీ చేసినప్పటికీ, వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయి. అక్రిడిటేషన్‌ను ప్రతి ఏడాది సకాలంలో ఇవ్వకపోవడం అభ్యంతరకరమైన విషయం అని వ్యాఖ్యానించారు. అలాగే, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, ఆరోగ్య భీమా, ఏసీ బస్సు ప్రయాణ సౌకర్యం, ఉద్యోగ భద్రత, మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల కమిటీల్లో ఏపీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రాధాన్యత వంటి డిమాండ్లను వారు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెడరేషన్ నాయకులు ఎండి అధికార్, జి. శోభన్ బాబు, డి. శ్రీధర్, పుర్రే త్రినాధ్, నానాజీ, బాబీ, సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్షులు వీరభద్రరావు, కార్యదర్శి పండు, పిఠాపురం అధ్యక్షులు సత్య, పెద్దాపురం అధ్యక్షులు రెడ్డి, తుని నియోజకవర్గ నాయకులు బి. ప్రవీణ్, పడాల ప్రసాద్, లోవరాజు, తాళ్లరేవు నాయకులు మల్లేశ్వరరావు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ నేతల మద్దతు డిమాండ్స్ డేకు వైఎస్సార్సీపీ నేతలు పూర్తి మద్దతు తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో వైఎస్సార్సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీత, మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు, కాకినాడ సిటీ వైఎస్సార్సీపీ నేతలు తదితరులు ఉన్నారు.

## డ్రగ్స్ నివారణే ధ్యేయంగా కృషి

**– ఆరుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని గంజాయి స్వాధీనం**
**– ఎస్. ఐ బాలరాజు**

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** డ్రగ్స్ నియంత్రణే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు ఆమదాలవలస ఎస్. ఐ బాలరాజు తెలిపారు. ఆదివారం నాడు పోలీసులకు అందిన సమాచారం మేరకు తన సిబ్బంది తో కలిసి వన్ వే జంక్షన్ వద్ద తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు ఆరుగురు వ్యక్తులను పరిశీలించగా వారు వద్ద గంజాయి చాక్లెట్లు ఉండటం గుర్తించారూ. దీంతో వారిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ బాలరాజు తెలిపారు.

## ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా:

**ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జే.పద్మావతి**



**గుంతకల్లు ఆగస్టు 4 (ప్రజా జ్యోతి):** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు కొత్త కొట్టాల 2 అంగన్వాడి కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ జే. పద్మావతి పాల్గొని మాట్లాడుతూ పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు పట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి గర్భిణులు,బాలింతలకు వివరించారు. అలాగే బిడ్డకు 6 నెలలు పూర్తయ్యే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే తాగించాలని, ఇతర ఎలాంటి పానీయాలు పెట్టకూడదని సూచించారు. బిడ్డకు తల్లిపాలు పట్టించడం వల్ల తల్లికి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉంటాయని తల్లి పాలు ఆవశ్యకతను తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాజేశ్వరి,ఎం.ఎస్.కే. లావణ్య, ఏ డబ్ల్యు డబ్ల్యు జరీనా, హసీనా, బృందావని, వి.పార్వతి,ఎ.తెరిసా, హేమలత మరియు బాలింతలు, గర్భవతులు హాజరయ్యారు.

## పులివెందుల జడ్పిటిసి తుమ్మల హేమంత్ రెడ్డి గారిని గెలిపిద్దాం


**రాష్ట్ర బీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం**



**పులివెందుల ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** సోమవారం మధ్యాహ్నం 1 గంటకు పులివెందుల మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామం గంగమ్మ గుడి లో పూజలు అనంతరం మన పార్టీ అభ్యర్థి తుమ్మల హేమంత్ రెడ్డి గారిని జడ్పిటిసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం ప్రారంభం ఈ ప్రచార కార్యక్రమంలో మన పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారు, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి గారు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి గారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ గారి ఆధ్వర్యంలో రాయచోటి నుంచి వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. కౌన్సిలర్లు ఈశ్వర్ ప్రసాద్. జానం రవీంద్ర యాదవ్. రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రమేష్. స్కూల్ పేరెంట్స్ కమిటీ మాజీ చైర్మన్ సురేష్ కుమార్ రెడ్డి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు

## అన్నమయ్య జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా బాధ్యతల స్వీకరణ

**శ్రీమతి పి. లక్ష్మీదేవి గారు**




**రాయచోటి ఆగస్టు 4 (ప్రజా జ్యోతి)** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అన్నమయ్య జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా శ్రీమతి పి. లక్ష్మీదేవి గారు ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆమె వైఎస్ఆర్ జిల్లా మెప్మా కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ, జిల్లాలు బైపెరిగేషన్ భాగంగా అన్నమయ్య జిల్లాకు ఎంపికయ్యారు. శ్రీమతి పి. లక్ష్మీదేవి గారు ప్రభుత్వ పరిపాలనలో గల విశేష అనుభవం కలిగిన అధికారి. గతంలో ఆమె అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలో ఎంపీడీవోగా, అలాగే రామపురం మండలంలో కూడా పాలనలో సేవలు అందించారు. అంతేకాకుండా, వైఎస్ఆర్) జిల్లాలో చింతకొమ్మదిన్నె , మైదుకూరు మండలంలో ఎంపీడీవోగా ప్రజలకు నిఖార్సైన సేవలందించారు. ఆమె గత అనుభవం ప్రజలతో నేరుగా పనిచేసిన విధానం, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘ అవగాహన వలన, మెప్మా విధానాలను వేగవంతంగా అమలు చేయడానికి ఎంతో దోహదం చేయనుంది. పట్టణ పేదలకు జీవనోపాధి అవకాశాలు, స్వయం సహాయక సంఘాల మార్గదర్శనం, నైపుణ్య శిక్షణ మరియు మహిళ సాధికారతపై ఆమె ప్రాధాన్యత చూపనున్నారు.

## జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన నందలూరు గ్రామ విఆర్ఓ జగదీష్ ను సన్మానించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**విద్యార్థినీ విద్యార్థులు పాఠ్యాంశాలపైనే కాకుండా క్రీడల పైన కూడా దృష్టి పెట్టాలి.**
**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి ఆగస్టు 04 (ప్రజా జ్యోతి)** బాక్సింగ్ విభాగంలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించిన నందలూరు గ్రామ విఆర్ఓ జగదీష్ ను సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాక్సింగ్ విభాగంలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు పొందిన ఎం.జగదీష్ క్రీడలలో ఎంతోమందికి ఆదర్శప్రాయమన్నారు. అన్నమయ్య జిల్లా యువత జగదీష్ ను ఆదర్శంగా తీసుకొని అన్ని రకాల క్రీడలలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. వీఆర్వో జగదీష్ జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు పొందేలా శిక్షణ ఇచ్చిన ఆయన కోచ్ ఆనంద్ ను కూడా ఈ సందర్భంగా సన్మానించి, మరింత మంది క్రీడాకారులను ఈ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com